


PRGI NO: TGTEL/25/A5314

# అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య    బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




నల్లగొండ | హైదరాబాద్ | రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | గురువారం 18, జూన్ 2026 | సంపుటి :1 సంచిక : 171 | పేజీలు : 8 , వెల.2.00



2 లో..

## ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం

# నామోషీ అనే ఆలోచన పోవాలి

- ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తా
- కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూల్
- ఆరుట్ల పాఠశాలను పైలట్ ప్రాజెక్టుగా నిర్మించాం
- విద్యాశాఖపై ప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు
- అందరి అపోహలు తొలగించేందుకే టీపీఎస్‌లు ఏర్పాటు
- విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా కమిషన్
- అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(బుధవారం) జిల్లాలోని ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూల్‌ను సర్కార్ నిర్మించింది. స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఆరుట్ల పాఠశాలను పైలట్ ప్రాజెక్టుగా నిర్మించామని తెలిపారు. విద్యాశాఖపై ప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు.**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై తల్లిదండ్రులకు అపోహలు ఉన్నాయని.. అందరి అపోహలు తొలగించేందుకే టీపీఎస్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా కమిషన్ వేశామని ముఖ్యమంత్రి తెలిపారు. విద్య మాత్రమే మన జీవితాలను సమూలంగా మార్చగలదన్నారు. విద్య ఖర్చు కాదని.. పెట్టుబడి అని చెప్పుకొచ్చారు.



## ఫిరాయింపు గ్రూపులను గుర్తించొద్దు.. ఓం బిర్లాకు ఉద్ధవ్ శివసేన లేఖ

పార్టీ ఎంపీల ఫిరాయింపులను అడ్డుకునేందుకు శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) లాంఛనంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు బుధవారంనాడు లేఖ రాసింది. పార్లమెంటులో శివసేన యూబీటీ మాత్రమే అధికారిక గుర్తింపు కలిగిన పార్టీ అని ఆ లేఖలో తెలియజేసింది. పార్టీ అధినేత ఉద్ధవ్ ఠాక్రే ఆదేశాల మేరకు స్పీకర్ ఓం బిర్లాకు అధికారికంగా సమాచారం ఇచ్చినట్టు పార్టీ ఎంపీ, పార్లమెంటరీ నేత అరవింద్ సావంత్ తెలిపారు. 2

## భారత్‌కు షాకిచ్చిన అమెరికా.. మ్యాప్

# మార్చేసి.. ఇండో పేరు తొలగించి..



2

ఫ్రాన్స్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ మధ్య ద్వైపాక్షిక భేటీ జరుగుతున్న సమయంలో చోటు చేసుకున్న ఓ కీలక పరిణామం ఇరు దేశాల మధ్య సమస్యలను సృష్టించేలా కనిపిస్తోంది. అమెరికా తన కీలక సైనిక కమాండ్ అయిన 'యూఎస్ ఇండో–పసిఫిక్ కమాండ్' పేరును మార్చింది. 'ఇండో'ను తొలగించి 'యునైటెడ్ స్టేట్స్ పసిఫిక్ కమాండ్' అని నామకరణం చేసిందిఈ సైనిక కమాండ్ ఎక్కడెక్కడ పని చేస్తుందో తెలుపుతూ తమ వెబ్‌సైట్‌లో అమెరికా రక్షణ శాఖ ఓ మ్యాప్‌ను ఉంచింది. ఆ మ్యాప్‌లో 'పాక్ ఆక్రమిత కశ్మీర్'ను పాకిస్థాన్‌లో భాగంగా చూపించింది.



2

## చీలిక దిశగా సమాజ్‌వాదీ పార్టీ.. బాంబు పేల్చిన యూపీ మంత్రి

పశ్చిమబెంగాల్, మహారాష్ట్రలో రాజకీయ పునరేకీకరణలు, ఫిరాయింపుల పర్వంపై చర్చ జరుగుతున్న తరుణంలో ఉత్తరప్రదేశ్ మంత్రి, సుహల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీ చీఫ్ ఓం ప్రకాష్ రాజ్‌భర్ బాంబు పేల్చారు. యూపీలోని సమాజ్‌వాదీ పార్టీ త్వరలో చీలిపోనుందని చెప్పారు.

## తెలంగాణలో సంక్షేమం లేదు.. ఎక్కడ చూసినా

# కూల్చివేతలే: కేటీఆర్ 2





## 2 టెలిగ్రామ్ పిటిషన్‌పై అత్యవసర విచారణకు అంగీకరించిన ఢిల్లీ హైకోర్టు!

## 'సర్' ప్రక్రియలో ముస్లింల

# ఓట్లే టార్గెట్ చేస్తారు.. 2



'సర్' ప్రక్రియతో ముస్లింల ఓట్లను తొలగించే అవకాశముందని తెలంగాణ మంత్రి అజారుద్దీన్ షాకింగ్ కామెంట్స్ చేశారు. 'సర్' అందరి అంశమైనా.. ముస్లింల ఓట్లనే టార్గెట్ చేస్తారని ఆరోపించారు. పశ్చిమబెంగాల్, బిహార్‌లో ముస్లింల ఓట్లు తొలగించి బీజేపీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.

## స్కాం జరిగిందని

# ఎలా అంటారు?



2

**తెలంగాణ గురుకుల పాఠశాలల టెండర్లలో రూ.2,000 కోట్ల భారీ కుంభకోణం జరిగిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యాఖ్యలపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటుగా స్పందించారు.**

సంక్షేమ శాఖల్లో మొత్తం టెండర్ల విలువే రూ.2 వేల కోట్లు లేనప్పుడు, అంత మొత్తంలో స్కాం జరిగిందని ఎలా అంటారు? అని మంత్రి పొన్నం ప్రశ్నించారు. ఆధారాలు లేకుండా బలహీన వర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తున్న శాఖలపై విమర్శలు చేయడం సరికాదన్నారు.

2 లో..



## ఇందిరమ్మ ఇండ్లపై కాంగ్రెస్ సర్కార్ డబ్బా కొట్టుకుంటోంది: హరీష్ రావు

# ఫిరాయింపు గ్రూపులను గుర్తించొద్దు.. ఓం బిర్లాకు ఉద్ధవ్ శివసేన లేఖ

న్యూఢిల్లీ: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

పార్టీ ఎంపీల ఫిరాయింపులను అడ్డుకునేందుకు శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) లాంఛనంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు బుధవారంనాడు లేఖ రాసింది. పార్లమెంటులో శివసేన యూబీటీ మాత్రమే అధికారిక గుర్తింపు కలిగిన పార్టీ అని ఆ లేఖలో తెలియజేసింది. పార్టీ అధినేత ఉద్ధవ్ ఠాక్రే ఆదేశాల మేరకు స్పీకర్ ఓం బిర్లాకు అధికారికంగా సమాచారం ఇచ్చినట్టు పార్టీ ఎంపీ, పార్లమెంటరీ నేత అరవింద్ సావంత్ తెలిపారు. శివసేన యూబీటీతో అనుబంధం కలిగిన ఏ చీలక వర్గానికి కానీ, తిరుగుబాటు వర్గం లేదా స్వతంత్ర గ్రూపునకు ఎలాంటి గుర్తింపు, హోదా, సౌకర్యం, ప్రత్యేక హక్కులు, గుర్తింపు ఇవ్వరాదని ఆ లేఖలో స్పీకర్‌ను కోరినట్టు చెప్పారు.ప్రత్యేక హోదా కోరుతూ ఎవరైనా స్పీకర్‌ను ఆశ్రయిస్తే ముందుగా శివసేన (యూబీటీ) వాదన వినకుండా ఎలాంటి నిర్ణయం తీసుకోరాదని ఆ లేఖలో అరవింద్ సావంత్ కోరారు. పార్టీ ఫిరాయింపు నిబంధలను తెలియజేసే రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ కింద లీగల్ రెమెడీ పొందే హక్కు తమకు ఉంటుందని అన్నారు. ఉద్ధవ్ ఠాక్రే పార్టీకి చెందిన తొమ్మిది మంది ఎంపీల్లో ఏడుగురు పార్టీ ఫిరాయింపులకు పాల్పడే అవకాశం ఉందనే ఊహాగానాల నేపథ్యంలో ఈ తాజా పరిణామం చోటుచేసుకుంది.

### ఢిల్లీకి చేరుకుంటున్న రెబల్స్

'ఆపరేషన్ టైగర్' పేరుతో ఫిరాయింపుల పర్వం నడుస్తోందని, ఇందులో భాగంగా ఏడుగురు శివసేన యూబీటీ ఎంపీలు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కుమారుడు, ఎంపీ శ్రీకాంత్ షిండే నివాసంలో బుధవారంనాడు కలుసుకోనున్నారని ప్రచారం జరుగుతోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఇద్దరు ఎంపీలు ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు. మరో నలుగురు ఈరోజు ఢిల్లీకి చేరుకుంటారని తెలుస్తోంది. స్పీకర్ ఓం బిర్లాను కలుసుకునే ముందు వీరంతా శ్రీకాంత్ షిండే నివాసంలో సమావేశమయ్యే అవకాశం ఉంది.

# ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలి

ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తా

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూల్

ఆరుట్ల పాఠశాలను

పైలట్ ప్రాజెక్టుగా నిర్మించాం

విద్యాశాఖపై ప్రభుత్వం

రూ.27 వేల కోట్లు ఖర్చు

అందరి అపోహలు తొలగించేందుకే టీపీఎస్‌లు ఏర్పాటు

విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే

విద్యా కమిషన్

అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రంగారెడ్డి, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి



ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(బుధవారం) జిల్లాలోని ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూల్‌ను సర్కార్ నిర్మించింది. స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఆరుట్ల పాఠశాలను పైలట్ ప్రాజెక్టుగా నిర్మించామని తెలిపారు. విద్యాశాఖపై ప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై తల్లిదండ్రులకు అపోహలు ఉన్నాయని.. అందరి అపోహలు తొలగించేందుకే టీపీఎస్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా కమిషన్ వేశామని ముఖ్యమంత్రి తెలిపారు. విద్య మాత్రమే మన జీవితాలను సమూలంగా మార్చగలదన్నారు. విద్య ఖర్చు కాదని.. పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. విద్యతో సమాజంలో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరమని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ బడుల్లో చదివి ఐఏఎస్, ఐపీఎస్, సీఎంలు అయినవాళ్లు ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలని అన్నారు. గత ప్రభుత్వం వర్గానికొక స్కూల్ పెట్టి కుల వ్యవస్థను ప్రోత్సహించిందని సీఎం విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ కులానికొక స్కూల్ పెట్టారన్నారు. కుల వ్యవస్థను నిర్మూలించేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామని వివరించారు. మెస్సీని హైదరాబాద్‌కు తీసుకువస్తే విమర్శలు చేశారని.. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకే మెస్సీని తీసుకువచ్చామని తెలిపారు. మెస్సీ.. డ్రగ్స్ ముఠా లీడర్ కాదని, ఆర్థిక నేరగాడు కాదన్నారు. గత ప్రభుత్వం యూనిఫామ్‌లు ఇస్తే.. నెల రోజులకే చిరిగిపోయాయని విమర్శిస్తూ.. ఈ ప్రభుత్వం నాణ్యమైన వస్తువులతో విద్యా కిట్ ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# టెలిగ్రామ్ పిటిషన్‌పై అత్యవసర విచారణకు అంగీకరించిన ఢిల్లీ హైకోర్టు!

న్యూఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ప్రముఖ సోషల్ మీడియా మెసేజింగ్ యాప్ 'టెలిగ్రామ్' భారత ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టు మెట్లెక్కింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న 'నీట్' పరీక్షల లీకేజీ వ్యవహారాలు, అవకతవకల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం టెలిగ్రామ్ యాప్‌పై తాత్కాలిక నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఈ నిషేధాన్ని వ్యతిరేకిస్తూ టెలిగ్రామ్ సంస్థ ఢిల్లీ హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేసింది.కేంద్రం తీసుకున్న ఈ ఆకస్మిక నిర్ణయం వల్ల భారతదేశంలోని కోట్లాది మంది వినియోగదారులతో పాటు తమ వ్యాపార ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని టెలిగ్రామ్ యాజమాన్యం తమ పిటిషన్‌లో పేర్కొంది. ఈ నిషేధాన్ని తక్షణమే ఎత్తివేయాలని కోరుతూ అత్యవసరంగా విచారించాలని కోర్టును అభ్యర్థించింది. టెలిగ్రామ్ సంస్థ అభ్యర్థనను పరిశీలించిన ఢిల్లీ హైకోర్టు, ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ జరిపేందుకు అంగీకరించింది.వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ ఎగ్జామ్ ప్రశ్నాపత్రాల లీకేజీ, సమాధానాల కీ (ూాఅంషవతీ ఖవఎం)ల సర్క్యులేషన్ వంటివి టెలిగ్రామ్ గ్రూపులు, ఛానల్ల ద్వారానే పెద్ద ఎత్తున సాగాయనే ఆరోపణలు వచ్చాయి. దర్యాప్తు సంస్థల నివేదికలు, అభ్యర్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, తదుపరి అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ఐటీ శాఖ ఈ తాత్కాలిక నిషేధాన్ని విధిస్తూ నిర్ణయం తీసుకుంది.గత కొన్ని రోజులుగా ప్రశ్నపత్రాల లీకేజీ ముఠాలు, అక్రమార్కులు విద్యార్థులను ఆకర్షించడానికి, రహస్య సమాచారాన్ని చేరవేయడానికి ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ కలిగిన టెలిగ్రామ్‌ను వేదికగా చేసుకుంటున్నారనే ఫిర్యాదులు పెరిగాయి. ఈ నేపథ్యంలో కోర్టు విచారణలో కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వాదనలు వినిపిస్తుంది. ఢిల్లీ హైకోర్టు టెలిగ్రామ్‌కు ఊరటనిస్తుందా లేదా అనేది ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది.

# చీలిక దిశగా సమాజ్‌వాదీ పార్టీ.. బాంబు పేల్చిన యూపీ మంత్రి

లక్నో: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

పశ్చిమబెంగాల్, మహారాష్ట్రలో రాజకీయ పునరేకీకరణలు, ఫిరాయింపుల పర్యంపై చర్చ జరుగుతున్న తరుణంలో ఉత్తరప్రదేశ్ మంత్రి, సుహల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీ (స్రాధీూ) చీఫ్ ఓం ప్రకాష్ రాజ్‌భర్ బాంబు పేల్చారు. యూపీలోని సమాజ్‌వాదీ పార్టీ త్వరలో చీలిపోనుందని చెప్పారు. 'మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్‌ను మరిచిపోండి. సమాజ్‌వాదీ పార్టీ మొత్తం బీజేపీలో చేరడానికి సిద్ధంగా ఉంది' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన తెలిపారు.'సమాజ్‌వాదీ పార్టీ చీలిపోనుంది. రామ్ గోపాల్ యాదవ్ ఒక లేఖను కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు అందజేశారు. గనుల కుంభకోణం, గోమతి రివర్ ఫ్రంట్ కుంభకోణం వెనుకనున్న సూత్రధారులు ఎవరో యూపీలోని ప్రతి ఒక్కరికీ తెలుసు. ఉచ్చు బిగుస్తున్న కొద్దీ సమాజ్‌వాదీ పార్టీ ఆందోళనకు గురవుతోంది' అని రాజ్‌భర్ తెలిపారు. ఇక మహారాష్ట్ర, బెంగాల్‌ను మరిచిపోవచ్చని, సమాజ్‌వాదీ పార్టీ మొత్తం బీజేపీలో చేరడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. 2027లో జరుగనున్న ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల కోసం అధికార కూటమి, విపక్ష కూటమి తమ వ్యూహాలకు పదునుపెడుతున్న తరుణంలో రాజ్‌భర్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

### సమాజ్‌వాదీ పార్టీ స్పందన

కాగా, తమ పార్టీ త్వరలో చీలిపోనుందంటూ రాజ్‌భర్ చేసిన వ్యాఖ్యలపై సమాజ్‌వాదీ పార్టీ మండిపడింది. తమ పార్టీని చూసి బీజేపీ, భాగస్వామ్య పార్టీలు బెంబేలెత్తుతున్నాయని, రాజకీయ ఉనికి కాపాడుకునేందుకు రాజ్‌భర్ ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని పేర్కొంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ బలాన్ని సమాజ్‌వాద్ పార్టీ సగానికి సగం తగ్గించేసిందని, 2027 అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్ నుంచి బీజేపీ తుడిచిపెట్టుకుపోతుందని ఆ పార్టీ ప్రతినిధి సునీల్ సాజన్ అన్నారు. ఎస్‌బీసీపీ నుంచి ఈసారి ఒక్క ఎమ్మెల్యే కూడా గెలవరని అన్నారు. కేవలం ప్రచారం కోసమే రాజ్‌భర్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.

### గతంలోనూ రాజ్‌భర్ వివాదాస్పద వ్యాఖ్యలు

సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్‌ను లక్ష్యంగా చేసుకుని గతంలోనూ రాజ్‌భర్ విమర్శలు చేశారు. అఖిలేష్ యాదవ్ విదేశీ పర్యటనలపై సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాజ్‌భర్ ఇటీవల విమర్శలు చేశారు. లండన్, పారిస్ పర్యటనలకు బదులు కాశీ, అయోధ్య, మధుర, నైమిశారణ్యం, వింధ్యావాసిని ఆలయం వంటి ప్రదేశాల్లో ఆయన పర్యటించి ఉంటే ఉత్తరప్రదేశ్ పర్యాటకానికి, స్థానిక వ్యాపారులు, దుకాణాలు, రవాణారంగంతో ముడిపడిన ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు.

# 'సర్' ప్రక్రియలో ముస్లింల ఓట్లే టార్గెట్ చేస్తారు..

## మంత్రి అజారుద్దీన్ సంచలన ఆరోపణలు

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

'సర్' ప్రక్రియతో ముస్లింల ఓట్లను తొలగించే అవకాశముందని తెలంగాణ మంత్రి అజారుద్దీన్ షాకింగ్ కామెంట్స్ చేశారు. 'సర్' అందరి అంశమైనా.. ముస్లింల ఓట్లనే టార్గెట్ చేస్తారని ఆరోపించారు. పశ్చిమబెంగాల్, బిహార్‌లో ముస్లింల ఓట్లు తొలగించి బీజేపీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. తెలంగాణలోనూ అలాంటి కుట్రలకు పాల్పడే ఛాన్స్ ఉందని ఆరోపించారు. ఈరోజు (బుధవారం) గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి అజారుద్దీన్ మాట్లాడారు. 'సర్' అంశంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరి ఓటుని వాళ్లే కాపాడుకునే బాధ్యత తీసుకోవాలని సూచించారు. 'సర్'లో తొలగించే ఓట్లతో గెలుపు, ఓటములు ఆధారపడి ఉంటాయని పేర్కొన్నారు.

### తెలుగులో మాట్లాడటం ఇబ్బందిగా ఉంటుంది..

తాను ఎప్పుడూ మాట్లాడినా.. నిజాయితీగా మాట్లాడుతానని మంత్రి అజారుద్దీన్ తెలిపారు. తనకు తెలుగు రాయడం, చదవడం వచ్చు అని వివరించారు. తెలుగులో మాట్లాడటం మాత్రం కొంత ఇబ్బందిగా ఉంటుందని అన్నారు. చిన్నప్పుడు తెలుగులో రాయడం, చదవడం ప్రాక్టీస్ చేసేవాడినని తెలిపారు. తెలుగులో మాట్లాడితే తప్పులు పోతే కొంత ఇబ్బందిగా ఉంటుందని చెప్పారు. తనకు సులువుగా ఉండే భాషలోనే తాను మాట్లాడుతానని అన్నారు. తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అనవసరపు విమర్శలు చేస్తూనే ఉంటాయని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో అద్భుతమైన పాలన అందిస్తున్నామని వ్యాఖ్యానించారు.

### విద్యారంగంపై సీఎం ప్రత్యేక శ్రద్ధ..

విద్యారంగంపై సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని మంత్రి ఉద్ఘాటించారు. కేసీఆర్ హయాంలో పెండింగ్‌లో పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ని తమ ప్రభుత్వం చెల్లిస్తోందని స్పష్టం చేశారు. తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత చాలామంది పేదలకు సాయపడ్డానని.. పలు సమస్యలు పరిష్కరించానని తెలిపారు. తనకు పబ్లిసిటీపై మోజు లేదని అన్నారు. 200 మందికి పైగా ఆయా సమస్యలు పరిష్కరించాలని తనకు దరఖాస్తులు ఇచ్చారని తెలిపారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించానని మంత్రి అజారుద్దీన్ పేర్కొన్నారు.

# భారత్‌కు షాకిచ్చిన అమెరికా.. మ్యాప్ మార్చేసి.. ఇండో పేరు తొలగించి..

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఫ్రాన్స్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ మధ్య ద్వైపాక్షిక భేటీ జరుగుతున్న సమయంలో చోటు చేసుకున్న ఓ కీలక పరిణామం ఇరు దేశాల మధ్య సమస్యలను సృష్టించేలా కనిపిస్తోంది. అమెరికా తన కీలక సైనిక కమాండ్ అయిన 'యూఎస్ ఇండో-పసిఫిక్ కమాండ్' పేరును మార్చింది. 'ఇండో'ను తొలగించి 'యునైటెడ్ స్టేట్స్ పసిఫిక్ కమాండ్' అని నామకరణం చేసిందిఈ సైనిక కమాండ్ ఎక్కడెక్కడ పని చేస్తుందో తెలుపుతూ తమ వెబ్‌సైట్‌లో అమెరికా రక్షణ శాఖ ఓ మ్యాప్‌ను ఉంచింది. ఆ మ్యాప్‌లో 'పాక్ ఆక్రమిత కశ్మీర్'ను పాకిస్థాన్‌లో భాగంగా చూపించింది. దీంతో వివాదం మరింత ముదిరింది. కాగా, సైనిక కమాండ్ పేరు మార్పు కేవలం చారిత్రక వారసత్వాన్ని పునరుద్ధరించడానికేనని, కమాండ్ బాధ్యతలు, వ్యూహాత్మక లక్ష్యాలు లేదా కార్యకలాపాల్లో ఎలాంటి మార్పూ ఉండదని అమెరికా రక్షణ శాఖ స్పష్టం చేసింది, 1947 జనవరి 1న నాటి అమెరికా అధ్యక్షుడు హ్యారీ ట్రుమ్యాన్ యూఎస్ పసిఫిక్ కమాండ్‌ను ఏర్పాటు చేశారు అమెరికా వెస్ట్ కోస్ట్ నుంచి భారత పశ్చిమతీరం వరకు గత ఏడు దశాబ్దాలుగా ఈ కమాండ్ సేవలందిస్తోంది. అయితే ట్రంప్ తొలిసారి అమెరికా అధ్యక్షుడు అయిన తర్వాత 2018లో దీని పేరును 'యూఎస్ ఇండో-పసిఫిక్ కమాండ్'గా మార్చారు. ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ అమెరికా యూటర్న్ తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

# స్కాం జరిగిందని ఎలా అంటారు?: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్:

తెలంగాణ గురుకుల పాఠశాలల టెండర్లలో రూ.2,000 కోట్ల భారీ కుంభకోణం జరిగిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యాఖ్యలపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటుగా స్పందించారు. సంక్షేమ శాఖల్లో మొత్తం టెండర్ల విలువే రూ.2 వేల కోట్లు లేనప్పుడు, అంత మొత్తంలో స్కాం జరిగిందని ఎలా అంటారు? అని మంత్రి పొన్నం ప్రశ్నించారు. ఆధారాలు లేకుండా బలహీన వర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తున్న శాఖలపై విమర్శలు చేయడం సరికాదన్నారు.హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసత్యమని, వాటిని నిరూపిస్తే ప్రభుత్వం దేనికైనా సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసం నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. బలహీన వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, అలాంటి వర్గాలను మాటలతో కించపరచే ప్రయత్నాలు చేయొద్దని హితవు పలికారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఆరోపణలు చేస్తే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే బీజేపీ వ్యతిరేక ఓట్లను తొలగించే లక్ష్యంతోనే ప్రక్రియను తీసుకొచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో సంక్షేమం లేదు.. ఎక్కడ చూసినా కూల్చివేతలే: కేటీఆర్

ఖమ్మం అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. పాలేరు నియోజకవర్గం వెంకటగిరిలో పై కార్యకర్తల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించారని అన్నారు. కేసీఆర్ మళ్లీ రావాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమం లేదని.. ఎక్కడ చూసినా కూల్చివేతలే అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో రాక్షస పాలన సాగుతోందని విమర్శించారు. దండుపాళ్యం ముఠాకు అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అయితే ఇక్కడ మంత్రులు ఆయనను మించిపోయారంటూ దుయ్యబట్టారు. రెవెన్యూ మంత్రి అవినీతికి హద్దు లేకుండా పోయిందని ఆరోపించారు.వ్యవసాయం సంక్షోభంలోకి పోతే పట్టించుకున్న దిక్కు లేదని కేటీఆర్ విమర్శించారు. ఆర్థిక మంత్రి కమీషన్లకు అక్రమాలకు అంతం లేదన్నారు. రాష్ట్రంలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని.. వారికి కనీసం యూరియా ఇచ్చే పరిస్థితి లేదని మాజీ మంత్రి అన్నారు. కేసీఆర్ చేసిన అప్పు.. కాళేశ్వరం, భక్తరామదాసు, తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసమని స్పష్టం చేశారు. పేద విద్యార్థుల కోసం మెడికల్ కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. బూత్‌ల వారీగా బలమైన కార్యకర్తల నిర్మాణం జరగాలని కేటీఆర్ అన్నారు. అంటే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అని.. దేశంలో ఇప్పటికి 13 సార్లు ూ×= జరిగిందని.. ఇప్పుడు 14వ సారి అని తెలిపారు. ను పట్టించుకోక పోతే నష్టం తప్పదన్నారు. ఈనెల 25 నుంచి వచ్చే నెల(జులై) 25 వరకూ ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి బూత్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్క అంశాన్ని ప్రస్తావించాలని సూచించారు. ఇది చాలా కీలకమైన సమయమని, ఒక్క ఓటు కూడా పోకుండా చూసుకోవాలన్నారు. 'నిజాయతీగా ఎన్నికలు జరిగితే కేసీఆర్ ఈరోజు 100 సీట్లతో గెలుస్తారు.. నిజాయతీగా గెలవాలంటే మనం జాగ్రత్తగా ఉండాలి' అంటూ కార్యకర్తలకు కేటీఆర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు తాతా మధు, పువ్వాడ అజయ్, కందాల ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లపై కాంగ్రెస్ సర్కార్ డబ్బా కొట్టుకుంటోంది: హరీష్ రావు

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు ఫైరయ్యారు. మూసీ సుందరీకరణకు, ఫ్యూచర్ సిటీకి డబ్బులుంటాయి.. ఫీజు రియింబర్స్‌మెంట్‌కి, రైతు బంధుకి డబ్బులు లేవా? అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల మీద మాట్లాడితే.. రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. రైతు బంధు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. "నా ఎత్తు గురించి నీకేం పని రేవంత్ రెడ్డి?. నువ్వు నన్ను ఎంత తిట్టినా.. ప్రజల తరపున నిన్ను నిలదీస్తూనే ఉంటా.. నీ స్కాములను బయటపెడుతూనే ఉంటా. ఇందిరమ్మ ఇండ్లపై ప్రభుత్వం డబ్బా కొట్టుకుంటోంది. ఇప్పటికీ ఎవరికి ఫైనల్ బిల్లు రాలేదు. గతంలో మా ప్రభుత్వం 3 లక్షల ఇళ్లను ఇచ్చింది" అని హరీష్ రావు అన్నారు.

అరుణ్ సమాచారమ్

# సింగపూర్‌తో ఏపికి మంచి సంబంధాలు

## మూడు దశాబ్దాలుగా కలసి పనిచేస్తున్నాం

## పార్ట్‌నర్‌షిప్ సన్నాహక సమ్మిట్‌లో చంద్రబాబు



**అమరావతి**

సింగపూర్‌తో భారత్‌కు, ప్రత్యేకించి ఏపీకి మంచి సంబంధాలు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సింగపూర్ నిర్మాత లీ క్వాన్ యూ అంటే తనకు చాలా అభిమానమని పేర్కొన్నారు. మూడు దశాబ్దాల క్రితం నుంచే సింగపూర్‌తో కలిసి పనిచేస్తున్నామని వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్ షిప్‌నే నిర్మించామని ప్రస్తావించారు. మంగళవారం సింగపూర్‌లో సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్-2026 బిజినెస్ రోడ్ షోకి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ ఏడాది నవంబర్‌లో జరగనున్న పార్టనర్‌షిప్ సమ్మిట్ సన్నాహక సమావేశంగా సింగపూర్‌లో తొలి రోడ్ షోని సీఐఐ నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత కొత్త రాజధాని నిర్మాణం కోసం సింగపూర్ మాస్టర్ ప్లాన్‌ని తయారు చేశామని తెలిపారు. బ్లూ, గ్రీన్ రాజధానిగా అమరావతి నిర్మాణం కోసం ఓ అద్భుతమైన బృహత్ ప్రణాళికను సింగపూర్ రూపొందించిందని వెల్లడించారు. ఏపీ రాజధాని అమరావతితో పాటు రాష్ట్రంలోని నగరాల అభివృద్ధి తదితర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. సింగపూర్ తర్వాత పెట్టుబడులు పెట్టాలనుకుంటే ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ప్రాంతమని స్పష్టం చేశారు. సింగపూర్ తర్వాత రెండో నివాసంగా అమరావతిని, ఏపీని మార్చుకోమని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. ఏపీలో భూమి, అనుమతులను వేగంగా జారీ చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ దిగ్గజ స్టీల్ కంపెనీ ఆర్సెలార్ మిట్టల్‌కు అన్ని అనుమతులు వేగంగా ఇచ్చామని చెప్పుకొచ్చారు. 2028 నాటికి ఆర్సెలార్ మిట్టల్ ఉత్పత్తి కూడా ప్రారంభించి ఏపీ నుంచి ఎగుమతులు చేస్తుందని తెలిపారు. అలాగే గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటవుతుందని.. వారికి గ్రీన్ ఎనర్జీని సరఫరా చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. పెట్టుబడులు వచ్చిన మరుక్షణం నుంచే పరిశ్రమలు ప్రారంభించేలా ఓ నిర్దిష్టమైన కాలవ్యవధిని నిర్ణయిస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. గూగుల్‌తో పాటు దాదాపు 10 గిగావాట్ల సామర్థ్యం ఉన్న డేటా సెంటర్లను వివిధ కంపెనీలు ఏర్పాటు చేయబోతున్నాయని ప్రస్తావించారు. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కూడా రూ.7 వేల కోట్లతో శ్రీసిటీలో గృహోపకరణాల తయారీ యూనిట్‌ను ప్రారంభిస్తోందని తెలిపారు. ఏపీలో అమలవుతున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఇవి ప్రత్యక్ష ఉదాహరణలని చెప్పుకొచ్చారు. నైపుణ్యం ఉన్న మానవ వనరులను తయారు చేసేందుకు ఆపరేషనల్ స్కిల్ యూనివర్శిటీని కూడా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. పనిచేస్తూనే నైపుణ్యాలు, ఉన్నత విద్యార్హతలను సాధించేలా ఈ ఆపరేషనల్ యూనివర్శిటీలు ఉపకరిస్తాయని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీ విస్తృతి పెరిగిందని.. దీని ఆధారంగానే నిర్ణయాలు ఉంటున్నాయని చెప్పుకొచ్చారు. ఏపీలోనూ అదే తరహాలో డేటా డ్రివెన్ నిర్ణయాలను తీసుకుని పౌరసేవల్ని అందిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# అద్భుత నగరంగా అమరావతి నిర్మాణం

### అంతర్జాతీయ మౌలిక వసతులతో తీర్చిదిద్దుతున్నాం

### పీపుల్ ఫస్ట్ మా విధానంలో నాలెడ్జ్ సిటీగా చేస్తున్నాం

### జాతీయ, అంతర్జాతీయ విద్యాసంస్థల ఏర్పాటు

### క్వాంటమ్ కంప్యూటింగ్ హబ్, డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రత్యేక ఆకర్షణలు

### లీడర్‌షిప్ ప్లీనరీ-2లో చంద్రబాబు ప్రసంగం

**అమరావతి,**

:పీపుల్ ఫస్ట్ మా విధానమని... ఈక్విటీ, నేచర్, ఆపర్చునిటీ, లివబుల్ సిటీగా అమరావతి ఉంటుందని సీఎం చంద్రబాబు తెలిపారు. అంతర్జాతీయ మౌలిక వసతులతో, అవకాశాల వేదికగా అమరావతిని తీర్చిదిద్దుతున్నామన్నారు. సింగపూర్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. 'వరల్డ్ సిటీస్ సమ్మిట్'లో పాల్గొన్న సీఎం.. లీడర్‌షిప్ ప్లీనరీ-2లో 'కెన్ స్మార్ట్ సిటీస్ లవ్ హ్యూమన్స్' అనే అంశంపై ప్రసంగించారు. అమరావతిని నాలెడ్జ్ సిటీగా చేస్తున్నామని.. జాతీయ, అంతర్జాతీయ విద్యాసంస్థలను తీసుకువస్తున్నామని అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ హబ్, డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రత్యేక ఆకర్షణలన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా అమరావతి నిర్మాణం అవుతోందన్నారు. అమరావతిని సందర్శించి.. సరికొత్త ఆలోచనలతో అవకాశాలను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. 25 ఏళ్ల క్రితం ఐటీ గురించి మాట్లాడానని... ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్‌తో ఈరోజు తెలుగువాళ్లు తలసరి ఆదాయంలో ముందున్నారని తెలిపారు. ఇప్పుడు ఏఐ వచ్చిందన్నారు. నాడు సైబరాబాద్‌ను అభివృద్ధి చేశామని... నేడు తెలంగాణకు ప్రధాన ఆదాయవనరుగా మారిందని చెప్పారు. రాష్ట్ర విభజనతో మరో నగరాన్ని నిర్మించే అవకాశం వచ్చిందని... అమరావతిని గ్రీన్ ఫీల్డ్ సిటీగా నిర్మిస్తున్నామని వెల్లడించారు. కృష్ణానది, ఇన్నర్ - ఔటర్ రింగ్ రోడ్లు, ఐకానిక్ బ్రిడ్జిలతో అద్భుతంగా అమరావతి రూపుదిద్దుకుంటోందని వివరించారు. స్పోర్ట్స్, ఫైనాన్సియల్, నాలెడ్జ్, జస్టిస్, టూరిజం, హెల్త్, మీడియా వంటి కాన్సెప్ట్ తీసుకున్నామన్నారు. ఒకే ఒక్క పిలుపుతో రాజధాని కోసం రైతులు 35 వేల ఎకరాలను అప్పగించారని... వాటిలో కొంత భాగాన్ని అభివృద్ధి చేసి రైతులకు తిరిగి ప్లాట్లు ఇస్తున్నామన్నారు. 21 కి.మీ పొడవునా వాటర్ ఫ్రంట్ నగరంగా అమరావతి ఉంటుందని తెలిపారు. సైక్లింగ్, వాకింగ్ ట్రాక్, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్, అండర్ గ్రౌండ్ యుటిలిటీస్, గ్రీన్ ఎనర్జీ, నెట్ జీరో లక్ష్యంగా రాజధాని నిర్మాణం జరుగుతోందని ముఖ్యమంత్రి వెల్లడించారు. సైబరాబాద్‌లో నాడు ఎకరం రూ.2 లక్షలు ఉంటే... నేడు రూ.200 కోట్లకు పెరిగిందన్నారు. అభివృద్ధి జరిగితే సంపద సృష్టి సాధ్యమవుతుందనేందుకు సైబరాబాద్ నిదర్శనమని తెలిపారు.

# దుర్గమ్మకు అగ్గిపెట్టెలో పట్టే చీర బహుకరణ

### ఇంద్రకీలాద్రిపై రూ.82 కోట్లతో విస్తరణ పనులు

**విజయవాడ,**

విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మకు.. సిరిసిల్లకు చెందిన చేనేత కార్మికుడు నల్ల విజయ్‌కుమార్ అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీరను బహూకరించారు. ఆలయ ఈవో శీనానాయక్‌కు మంగళవారం ఉదయం పట్టుచీరను అందజేశారు. ఇక్కత్ డిజైన్‌తో మగ్గంపై నేసిన ఈ చీర దాదాపు ఐదున్నర మీటర్ల పొడవు, 48 అంగుళాల వెడల్పు ఉంటుందని విజయ్‌కుమార్ తెలిపారు. దీని తయారీకి వారం రోజులు పట్టిందని చెప్పారు. ఇదిలావుంటే విజయవాడ ఇంద్రకీలాద్రిపై అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి.భక్తుల రద్దీ పెరగడంతో అందుకు అనుగుణంగా పనులు చేపట్టారు. దీంతో కనకదుర్గమ్మ ఆలయ స్వరూపం త్వరలోనే పూర్తిగా మారనుంది. రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆలయ అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా సుమారు రూ.82 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్, ఆరు అంతస్తుల ప్రసాదం పోటు, నూతన అన్నప్రసాదం కాంప్లెక్స్ పనులు చాలా వరకు పూర్తయ్యాయి. జులై చివరి నాటికి ఈ సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# జనసేనలో జాయినింగ్స్ కమిటీ ఏర్పాటు

### పార్టీలో చేరేవారి కోసం 14మందితో కమిటీ

### పార్టీ అధినేత పవన్ కల్యాణ్ వెల్లడి

**అమరావతి,**

జనసేన పార్టీలో చేరికల సమన్వయానికి జాయినింగ్స్ కమిటీని నియమించినట్లు పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. జనసేన పార్టీలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్న ఇతర పార్టీల నేతలు, విద్యావంతులు, సామాజికవేత్తలు, తటస్థులను పార్టీలోకి ఆహ్వానించేందుకు ప్రత్యేకంగా ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 14 మంది సభ్యులతో కూడిన ఈ కమిటీ చేరికలను సమన్వయం చేస్తుందన్నారు. ఢిల్లీ పర్యటన అనంతరం ఈ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి పార్టీలో చేరికలపై దిశానిర్దేశర చేయనున్నట్లు పవన్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ తరహాలోనే తెలంగాణలోనూ జాయినింగ్స్ కమిటీ నియామకానికి



సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కమిటీలో ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, వంశీకృష్ణ శ్రీనివాస్, పంతం నానాజీ, ఎంపీ లింగమనేని రమేశ్, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కిలారి రోశయ్య, సామినేని ఉదయభాను, పార్టీ సీనియర్ నేతలు కొటికలపూడి చినబాబు, డా.హరిప్రసాద్, డా.పెదపూడి విజయ్ కుమార్, కొరికాన రవికుమార్, వంపూరు గంగులయ్య, టీసీ వరుణ్, ఆరణి మదన్ సభ్యులుగా ఉంటారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# సీబీఎన్ ఎట్ 361 డిగ్రీస్.. పాలీమ్యాథ్ పుస్తకం

### సింగపూర్‌లో ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

**అమరావతి**

సీబీఎన్ 361 డిగ్రీస్.. పాలీమ్యాథ్ పుస్తకాన్ని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్‌లో ఆవిష్కరించారు. కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పుస్తకం తొలి ప్రతులను సింగపూర్‌లోని భారత హైకమిషనర్ శిల్పక్ అంబులే, మంత్రి పి.నారాయణ, కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులకు అందించారు. ఈ పుస్తకాన్ని 'రేపటి కోసం' దినపత్రిక చీఫ్ ఎడిటర్ శాఖమూరు శ్రీనివాస ప్రసాద్ రచించారు. దీనిని విశ్రాంత ఐఏఎస్ అధికారి కేవీ సత్యనారాయణ ఆంగ్లంలో అనువదించారు. దార్శనిక నేతగా ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ సందర్భాల్లో తీసుకున్న నిర్ణయాలను విశ్లేషిస్తూ ఈ పుస్తకాన్ని రచించారు. ప్రపంచంలోనే అత్యుత్తమ పాలకులుగా గుర్తింపు ఉన్న సింగపూర్, న్యూజిల్యాండ్ మాజీ ప్రధానులు లీ క్వాన్ యూ, జేసిందా ఆర్నాడ్ లాంటి అంతర్జాతీయ దిగ్గజ నేతల తరహాలోనే సీఎం చంద్రబాబు నిర్ణయాలు తీసుకొంటున్నారని.. ఏపీ అభివృద్ధికి విజన్‌ల రూపకల్పనతో పాటు అమరావతి రాజధాని నిర్మాణంలో తీసుకుంటోన్న శ్రద్ధ దీనికి ప్రత్యక్ష ఉదాహరణ అని రచయిత వివరించారు. ఏపీ రెరా మాజీ చైర్మన్ రామనాథ్ వివిధ సందర్భాల్లో వ్యక్తపరిచిన అభిప్రాయాల్లో బాహ్య ప్రపంచానికి తెలియని అంశాలను సీబీఎన్అ361 డిగ్రీస్ పుస్తకంలో ఆవిష్కరించినట్టు తెలిపారు. సింగపూర్ ప్రభుత్వ గుర్తింపు పొందిన కాకతీయ కల్చరల్ అసోసియేషన్.. ముఖ్యమంత్రిని గ్లోబల్ పాలీమ్యాథ్ అవార్డుతో సత్కరించింది. సింగపూర్ రూపకర్త లీ క్వాన్ యూ శతజయంతిని పురస్కరించుకుని విడుదల చేసిన వెండి నాణెళిన్ని సీఎం చంద్రబాబుకు అసోసియేషన్ ప్రతినిధులు బహూకరించారు. త్వరలోనే ఈ పుస్తకం తెలుగు, హిందీ సహా వివిధ భారతీయ భాషల్లో విడుదల చేయనున్నట్టు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెరా మాజీ చైర్మన్ రామనాథ్, కేవీ సత్యనారాయణ, శంకర ప్రసాద్, సింగపూర్‌లోని తెలుగు ప్రముఖులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ తొలగించాల్సిందే

### బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుల ఆందోళన

**నిజామాబాద్,**

యూరియా యాప్ తొలగించాలని బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ రూరల్ ఇంచార్జ్ బాజిరెడ్డి జగన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిరికొండ మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో యూరియా యాప్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆయన మంగళవారం మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా 'యూరియా యాప్ పోవాలి.. రేవంత్ దిగిరావాలి' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు తక్షణమే యూరియా అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతులపై కక్ష సాధింపు చర్యలో భాగంగానే యూరియా యాప్ తెచ్చి రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. సకాలంలో రైతుబంధు ఇవ్వక రైతులను ప్రభుత్వం నట్టేట ముంచుతుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతును రాజును చేసే ఘనత కేసీఆర్ కే దక్కిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నా రేవంత్ సర్కార్ పట్టించుకోకపోవడం సిగ్గు చేటన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సకాలంలో రైతులకు ఎరువులు సకాలంలో పథకాలు అందించడంతోపాటు రైతు సంక్షేమం కోరిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్, ఆకుల తిరుమల, లక్ష్మీ, నరసయ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులపై పెరుగుతున్న అఘాయిత్యాలు

### తెలంగాణలో 16శాతం ఫోక్సో కేసులు నమోదు

### ఆందోళన వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

**హైదరాబాద్,**

రాష్ట్రంలో చిన్నారులపై అఘాయిత్యాలు పెరిగాయి. ఆడ పిల్లల్ని కనాలంటే భయపడే పరిస్థితి రాష్ట్రంలో ఉందని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ..మోదీ భేటీ బచావో భేటీ పడావో అంటారు. కేంద్ర హోం శాఖా



సహాయ మంత్రి తెలంగాణలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర హోం మంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు. ఫోక్సో కేసులు దేశంలో 6 శాతం నమోదు అయితే ఒక్క తెలంగాణలో 16శాతం ఫోక్సో కేసులు నమోదు అయ్యాయని విమర్శించారు. తెలంగాణలో క్రైమ్ రేట్ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి రాష్ట్రంలో శాంతి భద్రతలపై ఇప్పటి వరకు సమీక్ష చేయలదని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో కాంగ్రెస్ సర్పంచ్ చిన్నారిపై దాడి చేస్తే పోలీసు వాళ్లు సెటిల్ మెంట్ చేశారు. తెలంగాణలో మహిళలకు రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని సీఎం అంటున్నారు. ముందు తెలంగాణలో చిన్నారులను కాపాడండి. తెలంగాణలో మహిళలపై జరుగుతున్న దాడులు సోనియాగాంధీ, ప్రియాంక గాంధీకి తెలియవా అని ప్రశ్నించారు. బండి భగీరథ్ కేసు విషయంలో తొలుత వీక్ సెక్షన్లు పెట్టారు. రాష్ట్రంలో మహిళలు రోడ్డు ఎక్కితే అప్పుడు సెక్షన్లు మార్చారని గుర్తు చేశారు. చిన్నారులపై అఘాయిత్యాలపై పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలిన డిమాండ్ చేశారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు మహిళలకు ధైర్యం ఉండేదన్నారు.

# సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బలవన్మరణం

**వరంగల్,**

సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని బలవన్మరణానికి పాల్పడటం వరంగల్ జిల్లాలో కలకలం సృష్టించింది. ఢిల్లీలోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న వరంగల్ కాశీబుగ్గకు చెందిన యువతి మానసిక ఒత్తిడితో ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కాశీబుగ్గలో పాత పేపర్లు కొనే వ్యాపారం చేసే గంజి ఉమాశంకర్ దంపతులకు ముగ్గురు కుమార్తెలు. వీరిలో రెండు కుమార్తె గంజి కీర్తన (25) ఢిల్లీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుంది. ఇటీవల పనిభారంతో కీర్తన తీవ్ర మానసిక ఒత్తిడికి గురైంది. మానసికంగా డిప్రెషన్‌లోకి వెళ్లిన కూతుర్ని చూసిన తల్లిదండ్రులు మూడు నెలల క్రితం వరంగల్‌కు తీసుకొచ్చారు. హనుమకొండలోని ఓ మానసిక వైద్యుడి వద్ద కొంతకాలంగా చికిత్స కూడా ఇప్పిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి కీర్తన ఫ్యాన్‌కు ఉరేసుకుంది. ఈ ఘటన స్థానికంగా విషాదం నింపింది.

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# అద్దెలకు అందని భాగ్యనగరం

**గ్లోబల్ సిటీ హైదరాబాద్ ఇక సామాన్యులకు అందనంత ఎత్తుకి ఎదిగిపోతోంది. హైదరాబాద్‌లో భూముల ధరలు ప్రాంతాన్ని బట్టి చదరపు గజానికి రూ. 20,000 నుంచి ప్రారంభమై, అత్యంత ఖరీదైన ప్రాంతాలలో రూ. 3.5 లక్షల వరకు పలుకుతున్నాయి. ప్రభుత్వం కూడా ఇటీవల భూముల మార్కెట్ విలువను సవరించడంతో ధరలు మరింత పెరిగాయి. భాగ్యనగరంలో సామాన్య, మధ్య తరగతి వర్గాలకు ఇళ్లు కొనడమే కాదు.. కనీసం అద్దెకు దొరకడమూ గగనంగా మారింది. నగరంలో ఏటా అద్దెలు భారీగా పెంచటమే ఇందుకు కారణం. సాధారణంగా వేసవి సెలవుల్లో ఇళ్లు ఎక్కువగా ఖాళీ అవుతుంటాయి. జూన్‌లో భర్తీ అవుతాయి. ఉద్యోగుల బదిలీలు, పిల్లలు కొత్త విద్యాసంస్థల్లో చేరడం, జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చేవారు అద్దె ఇళ్ల కోసం వెతుకుతున్నారు. భారీ అద్దెలు భరించలేక శివార్లలో ఉంటున్నారు. శివార్లనుంచి నగరానికి రావడం కష్టమయినా.. ఆర్థిక భారం వారిని రాజీపడేలా చేస్తోందని చెప్పవచ్చు. హైదరాబాద్‌లో కొన్ని ప్రాంతాల్లో అద్దెలు భరించడం సామాన్యులకు సాధ్యం కాదు. ఐటి కారిడార్, ఉపాధి అవకాశాలు ఉన్నచోట అద్దెలు అధికం. మణికొండలోని కొన్ని ప్రాంతాల్లో 3 బిహెచ్‌కె అద్దె రూ. 40- 50 వేల మధ్య ఉంది. 2 బిహెచ్‌కెకు రూ. 25-30 వేల వరకు చెబుతున్నారు. వీకర్ సెక్షన్ ప్రాంతానికి వెళ్తే రూ. 18- 20 వేల వరకు ఉన్నాయి. బాచుపల్లిలో కొత్త ఫ్లాట్లలో 2 బిహెచ్‌కె అద్దె రూ. 20 వేల వరకు ఉంది.**

కిస్మత్‌పూర్‌లో రూ. 25 వేలు చెబుతున్నారు. కెపిహెచ్‌బిలో పాత ఫ్లాట్లలో రూ. 20 -25 వేల వరకు అద్దెలు ఉన్నాయి. ఐటి కారిడార్‌లోని మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, తెల్లాపూర్, నల్లగండ్ల, గండిపేట ప్రాంతాల్లో గేటెడ్ కమ్యూనిటీల్లో 2 బిహెచ్‌కె రూ.40- 50వేల వరకు చెబుతున్నారు. 3 బిహెచ్‌కెకు రూ.60- 80 వేలు. విల్లాలకు రూ. 1-2 లక్షలు చెల్లిస్తున్నవారున్నారు. మెయింటెనెన్స్ రూ. 2-6 వేల వరకు ఉంటాయి. విద్యుత్తు, నీటి బిల్లులు అదనం. ఇంత అద్దె సామాన్యుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తుంది. లక్షల్లో జీతాలు, భార్యాభర్తలు ఉద్యోగాలు చేస్తుంటే అద్దె భరించడం పెద్ద సమస్య కాదు. రూ. 50 వేలలోపు వేతన జీవులు అద్దెలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలు ఫీజులు, ఆరోగ్యం కోసమే సగం జీతమే ఖర్చయిపోతోంది. ఇక ఇంటి అద్దె రూ. 20 వేలు కట్టలేక సింగిల్ బెడ్‌రూం ఇంటికి, శివార్లలో రూ. 10వేల లోపు అద్దెలు ఉండే ఇళ్లకు వెళ్లి సర్దుకుంటున్నారు. ఐటి కారిడార్‌లో పనిచేసే చాలామంది ఉద్యోగులు ఎల్‌బినగర్, హయత్‌నగర్, ఇసిఐఎల్, పటాన్‌చెరు వంటి ప్రాంతాల నుంచి నగరానికి వస్తున్నారు. ట్రాఫిక్ కారణంగా రోజూ రాకపోకలకు 4 గంటల సమయం వృథా అవడం ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని వాపోతున్నారు. హైదరాబాద్‌లో భూముల ధరలు భారీగా పెరిగాయి. ఆకాశాన్ని తాకుతున్న భూముల ధరలతో ఇళ్ల నిర్మాణ వ్యయం పెరిగి ప్రభావం అద్దెలపై పడుతోందని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు. రూ. కోటి లేనిదే సౌకర్యంగా ఉండే ఇల్లు కొనలేం. తాము ఇల్లు కడితే.. అద్దె లోన్ ఇఎంఐకి సరిపోవాలని యజమానులు భావిస్తున్నారు. నగరంలో 65 శాతం కుటుంబాలకు అద్దె ఇళ్లే ఆధారం. భారతదేశంలో అత్యంత ఖరీదైన నగరంగా ముంబై మొదటి స్థానంలో ఉండగా, ఆ తర్వాత ఢిల్లీ నిలుస్తుంది. ఇప్పుడు చెన్నై, బెంగళూరు తర్వాత స్థానానికి హైదరాబాద్ చేరుకుంటోంది. అందుకు నిదర్శనంగా బహిరంగ మార్కెట్లో ఎకరం ధర భారీగా పెరగడమే కారణంగా రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు. హైదరాబాద్ రాయదుర్గం ప్రాంతంలోని పాన్ మక్తా ఏరియాలో టిజిఐఐసి నిర్వహించిన ప్రభుత్వ భూముల వేలంలో ఎకరం రూ. 237 కోట్లు పలకడం భారతీయ ఆర్థిక రంగంలోనే ఒక చారిత్రాత్మక ఘట్టంగా చెబుతున్నారు. గతేడాది కోకాపేట, రాయదుర్గంలలో ఎకరం రూ. 151 కోట్లు, రూ. 177 కోట్లు దాటుకుంటూ ఈ సరికొత్త రికార్డు నమోదైంది. హైదరాబాద్‌లో భవనాల ఎత్తుపై, నిర్మించే స్థలంపై ఎలాంటి పరిమితులులేవు. రోడ్డు వెడల్పు, నిబంధనలకు లోబడి ఎంత ఎత్తయినా కట్టుకోవచ్చు. అంటే ఎన్ని అంతస్థులైనా కట్టుకునే వీలుంటుంది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీ. ఐటి కారిడార్ ప్రాంతం. ఇక్కడ మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి గ్లోబల్ ఐటీ దిగ్గజాల కార్యాలయాలు ఉన్నాయి. మైండ్ స్పేస్, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఔటర్ రింగ్ రోడ్‌లకు ఇది అత్యంత సమీపంలో ఉండడం అడ్వాంటేజ్. అంతర్జాతీయ కంపెనీలు తమ ఆఫీసుల కోసం ఇక్కడే స్థలాన్ని కోరుకుంటాయి. అందుకే దేశీ, అంతర్జాతీయ డెవలపర్లు ఈ ప్రాంతంలో స్థలం కోసం పోటీ పడుతున్నాయి. ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల ఆదాయం లభిస్తుంది. ఐటి కారిడార్‌లో రేట్లు పెరిగాయి కదా అని, దానికి 20 -30 కిలోమీటర్ల దూరంలో ఉన్న శివారు ప్రాంతాల్లో కూడా భూముల ధరలను కృత్రిమంగా పెంచేస్తున్నారు. దీనివల్ల మధ్యతరగతి ప్రజలకు సొంతింటి కల కల్లగానే మిగిలిపోతుంది. ఎకరం రూ. 237 కోట్లు అనేది హైదరాబాద్ ఒక అంతర్జాతీయ బిజినెస్ హబ్‌గా ఎంత వేగంగా ఎదుగుతోందో చెప్పడానికి బావుంటుంది కానీ సామాన్యులకు మాత్రం కష్టాలను మిగులుస్తుంది. ప్రభుత్వం భూముల ధరలు పెంచితే తెలంగాణ అంతటా భూముల ధరలు భారీగా పెరుగుతాయి. పట్టణాల్లో సామాన్య, మధ్యతరగతి ప్రజలు స్థలం కొనడం లేదా ఇల్లు కట్టుకోవడం అసాధ్యంగా మారుతోంది. అద్దె ఇళ్లలోనే జీవితాన్ని గడపాల్సిన పరిస్థితి వస్తోంది. ప్రభుత్వమే బహుళ అంతస్తుల భవనాలను తక్కువ ధరకి సామాన్యులకి అందుబాటులో తేవాలని జనం కోరుతున్నారు.



# ప్రభుత్వ విద్యలో సరికొత్త సంచలనం

## ఆరుట్లలో 'తెలంగాణ పబ్లిక్ స్కూల్'ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి




తెలంగాణ ప్రభుత్వ విద్యా రంగంలో ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మక డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' (టీపీఎస్) బుధవారం రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఉదయం 9:30 గంటలకు ముఖ్యమంత్రి ఈ అంతర్జాతీయ ప్రమాణాల పాఠశాలను ప్రారంభించి, పేద విద్యార్థులకు హైటెక్ చదువులను అందుబాటులోకి తెచ్చే విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలోని డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, సైన్స్ ల్యాబ్‌లు, లైబ్రరీ, డైనింగ్ హాల్‌ను సీఎం స్వయంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ సభ్యులతో ముచ్చటించిన ఆయన, పిల్లలతో కలిసి ఎంతో ఆప్యాయంగా బ్రేక్‌ఫాస్ట్ చేశారు. ఈ సరికొత్త విద్యా విధానం సర్కారు చదువుల రూపు రేఖలను మార్చే ఒక 'గేమ్ చేంజర్' కానుందని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి నేతృత్వంలోని ప్రత్యేక బృందం పర్యవేక్షణలో ఈ ఆరుట్ల పాఠశాల అద్భుతంగా రూపు దిద్దుకుంది. నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే క్యాంపస్‌లో నాణ్యమైన విద్యనందించడం ఈ స్కూల్ ప్రత్యేకత. కార్పొరేట్ సంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా ఇక్కడ గాలి, వెలుతురు వచ్చే విశాలమైన గదులు, డిజిటల్ బోర్డులు, అత్యాధునిక ల్యాబ్‌లు, జిమ్ వంటి హైటెక్ వసతులను కల్పించారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తూ క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాల్, టెన్నిస్, కబడ్డీ వంటి ఆటల కోసం ప్రత్యేక కోచ్‌లను నియమించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఉదయం పూట పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం, మధ్యాహ్నం రుచికరమైన భోజనం, సాయంత్రం వేళల్లో స్నాక్స్ అందిస్తున్నారు. అలాగే విద్యార్థులు సురక్షితంగా పాఠశాలకు చేరుకోవడానికి ఐదు ప్రత్యేక బస్సులను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఒకప్పుడు ప్రభుత్వ బడుల వైపు వెళ్లడానికి వెనుకాడిన తల్లిదండ్రులు, ఇప్పుడు ఈ తెలంగాణ పబ్లిక్ స్కూల్లో సీటు కోసం పోటీ పడుతుండటం విశేషం. ప్రైవేట్ స్కూళ్ల నుంచి విద్యార్థులు భారీగా తరలి రావడంతో, ప్రస్తుతం ఆరుట్ల స్కూల్లో విద్యార్థుల సంఖ్య 1,814కు చేరింది. ఇందులో ప్రీ-ప్రైమరీలో 150 మంది, ప్రైమరీలో 600 మంది, హైస్కూల్లో 800 మంది, ఇంటర్మీడియట్‌లో 264 మంది విద్యార్థులు చదువు కుంటున్నారు. అడ్మిషన్ల డిమాండ్ విపరీతంగా పెరగడంతో అప్పుడే 'నో అడ్మిషన్' బోర్డు పెట్టాల్సిన పరిస్థితి రావడం ఈ స్కూల్ సాధించిన విజయానికి నిదర్శనంగా నిలిచింది. ప్రస్తుతం పైలట్ ప్రాజెక్టు కింద ఆరుట్లతో పాటు మంచాల, వంగూరు, పోల్కంపల్లిలో ఈ స్కూళ్లను ప్రారంభిస్తుండగా, త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా 100 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తో పాటు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, సలహా దారులు కె. కేశవ రావు , శాసన మండలి చీఫ్‌విప్ పట్నం మహేందర్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి తో పాటు ఇతర సభ్యులు, అధికారులు, స్థానిక ప్రజా ప్రతి నిధులు పాల్గొన్నారు.

# కేటీఆర్ భయంతోనే రేవంత్ కు పాలమూరు గుర్తొచ్చింది

కేటీఆర్ పాదయాత్ర భయంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుటాహుటిన పాలమూరు ప్రాజెక్టులను సందర్శించారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. స్థానిక కుంట్ల రాంరెడ్డి ఫంక్షన్ హాల్ లో బుధవారం షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అధ్యక్షతన డిజిటల్ సభ్యత్వ నమోదు, సర్ పై బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు నిర్వహించిన అవగాహన సదస్సుకు సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర మొదలుపెడతానని ప్రకటన చేయడంతోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి వణుకు ప్రారంభమైందని, ఆ భయంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుటాహుటిన పాలమూరు ప్రాజెక్టుల వద్దకు పరిగెత్తారని అన్నారు. ప్రాజెక్టుల సందర్శనతో పనులు పూర్తికావని, రైతులకు నీళ్లు రావని మండిపడ్డారు. కాళేశ్వరం, పాలమూరు లిఫ్ట్ తో బీడు భూములకు సాగునీరు ఇచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని అన్నారు. కేసీఆర్ పెట్టుబడి సాయం ఇచ్చి రైతునురాజును చేస్తే, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతుబంధు నీరుగార్చి రైతులను హరిగోస పడుతోందని అన్నారు. కేసీఆర్ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా వందల గురుకులాలు, మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలలు వచ్చాయని, కేజీ టు కేజీ ఉచిత నాణ్యమైన విద్యను అందించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక లక్షలాది విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు నిలిపివేసి పేద విద్యార్థుల చదువులకు గండి కొట్టారని సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

### రికార్డు స్థాయి సభ్యత్వం నమోదు చేయాలి

షాద్ నగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు బూతు స్థాయి నుంచి నియోజకవర్గం స్థాయి వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇంటింటికి వెళ్లి డిజిటల్ సభ్యత్వం చేయించాలని, సభ్యత్వం తీసుకునే వారి ఫోటోలను తప్పనిసరిగా ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రతి కార్యకర్త డిజిటల్ సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో నమోదు చేసి షాద్ నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే కార్యకర్తలనే




భవిష్యత్తులో నాయకులుగా గుర్తిస్తామని, కష్టపడిన వారికి పార్టీలో గుర్తింపు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.

### ఎస్ఐఆర్ పై అప్రమత్తంగా ఉండాలి

ఓటరు సమగ్ర సర్వే ఎస్ఐఆర్ ప్రక్రియపై బూత్ వస్తాయి కార్యకర్త తమ ప్రాంత బి ఎల్ ఎ తో రోజు సమన్వయం చేసుకుని బోగస్ ఓట్లను, చనిపోయిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించాలని, అసలైన ఓటర్లను జాబితాలో ఉండేలా చూడాలని, ఓటర్ సమగ్ర సర్వే విధానంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. షాద్ నగర్ ప్రజల గుండెల్లో నిలిచిన అభిమాన నాయకుడు అంజయ్య యాదవ్ ను మరో సారి అసెంబ్లీకి పంపే వరకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని సబితా ఇంద్రారెడ్డి కోరారు.

### కేసీఆర్ పాలనలోనే సకలజనుల సుఖం : మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

కేసీఆర్ చెప్పేవరకు లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు పేరు సైతం కాంగ్రెస్ పార్టీకి తెలుసా? 90 శాతం పనులు పూర్తయిన పాలమూరు లిఫ్ట్ ను పూర్తి చేయకుండా అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా సకలజనులు, రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఉమ్మడి పాలమూరు ప్రజల కోసం ఐదు రిజర్వాయర్లతో పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించి 90% పనులు పూర్తి చేశామని, నాడు లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టును అడ్డుకున్న కాంగ్రెస్ నేతలు నేడు కడతా మంటున్నారని, పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వెంటనే పూర్తి చేసి ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే మంజూరు చేయాలని అంజయ్య యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణి దేవి, డిజిటల్ సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇన్చార్జ్ బైక్ని శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులువంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, రాజ వరప్రసాద్, నరేందర్, ఎమ్మెస్ నటరాజ్, రాజ్యలక్ష్మి, రాంబాల్ నాయక్, మెట్టునాయక్, లక్ష్మీ నరసింహ రెడ్డి, ఈట గణేష్, లక్ష్మణ్ నాయక్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఇజ్జత్ తీస్తున్నారు: కల్వకుంట్ల కవిత తీవ్ర విమర్శలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆత్మగౌరవాన్ని, ఇజ్జత్‌ను తీయడమే పనిగా పెట్టుకున్నారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మన రాష్ట్రంపై పెత్తనం చెలాయించేందుకు పక్క రాష్ట్రాల నాయకులు కుట్రలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. 'బాయిబాట' కార్యక్రమంలో భాగంగా బుధవారం గోదావరిఖని 11 ఇంక్లైన్ కార్మికులతో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. సింగరేణిని కాపాడేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మరిన్ని బొగ్గు బ్లాకులను కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి తనకు అప్పులు పుట్టడం లేదని, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫోన్ ఎత్తడం లేదని బేలగా మాట్లాడటం అత్యంత సిగ్గుచేటని విమర్శించారు. ఢిల్లీకి అప్పుల కోసం వెళ్తే అక్కడి వారు మనల్ని తక్కువ చేసి చూస్తున్నారని సీఎం అనడం విడ్డూరంగా ఉందన్నారు. మన సంపదను మనం కాపాడు కునేందుకు ప్రతి ఒక్కరూ మేల్కోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికుల కష్టాలను తెలుసు కునేందుకు తాము వస్తే, యాజమాన్యం పోలీసులను ఉపయోగించి గేట్లు మూసివేసి అడ్డుకోవడంపై కవిత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అసలు సింగరేణి క్యాంపస్‌లోకి పోలీసులను తీసుకురావాల్సిన అవసరం ఏమొచ్చిందని, యాజమాన్యం ఎంత తప్పు చేస్తే పోలీసులను రప్పిస్తుందని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీల నాయకులను కలిసే హక్కు కార్మికులకు లేదా అని ఆమె నిలదీశారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సైతం సింగరేణి కార్మికులతో సమావేశాలు నిర్వహించలేదా



అని గుర్తు చేశారు. కార్మికులకు కనీస అవసరాలు తీర్చకుండా ప్రభుత్వం, అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని, అండర్ గ్రౌండ్ మైనింగ్ చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల పక్షాన నిలబడాల్సిన ఏఐటీయూసీ మౌనంగా ఉండటం సరికాదన్నారు. సింగరేణి నిధులతో నిర్మించిన మెడికల్ కాలేజీలో కార్మికుల పిల్లలకు 25 శాతం సీట్లు కేటాయించాలని, అలాగే వారి చదువుల కోసం మంచి పాఠశాలలను ఏర్పాటు చేయాలని కవిత డిమాండ్ చేశారు. విభిన్న కారణాల వల్ల తాను కొత్తగా 'తెలంగాణ రక్షణ సేన' అనే పార్టీని స్థాపించాల్సి వచ్చిందని, ఈ బాయిబాట కార్యక్రమం ద్వారా కార్మికుల ఆశీర్వాదం కోరేందుకు ఇక్కడికి వచ్చానని వెల్లడించారు. తాను ప్రస్తుతం కష్టాల్లో ఉన్నానని, ఈ సమయంలో సింగరేణి కార్మికుల మద్దతు తనకు ఎంతో అవసర మని కోరారు. కార్మికులు ఏ కష్టంలో ఉన్నా వారి తరఫున ముందుండి పోరాటం చేస్తానని కవిత భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఒక్క ఫోన్‌కాల్‌తో స్పందించి రక్తదానం చేసిన డీజే ఖాజా జహంగీర్

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 17:

ఒక్క ఫోన్‌కాల్‌తో స్పందించి అత్యవసర పరిస్థితిలో ఉన్న నవజాత శిశువుకు అవసరమైన రక్తాన్ని అందించి డీజే ఖాజా జహంగీర్ మానవత్వాన్ని చాటారు. కరీంనగర్ ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన 22 రోజుల పాపకు అత్యవసరంగా బి పాజిటివ్ (ఆర్‌డీపీ) రక్తం అవసరమైంది. ఈ విషయం తెలుసుకున్న గాలిపెల్లి కుమార్, శిశువు తండ్రి సంతోష్ యువసంకల్ప ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్‌కు సమాచారం అందించారు. వెంటనే ఆయన సుల్తానాబాద్‌కు చెందిన సామాజిక సేవకుడు డీజే ఖాజా జహంగీర్‌ను సంప్రదించగా, ఆయన తక్షణమే కరీంనగర్‌కు చేరుకుని స్వచ్ఛందంగా రక్తదానం చేసి శిశువు చికిత్సకు సహకరించారు. ఈ సందర్భంగా ఖాజా జహంగీర్




మాట్లాడుతూ, "రక్తదానం మహాదానం. మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ఒకరి ప్రాణాలను కాపాడగలదు. ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన ఖాజా జహంగీర్‌ను శిశువు కుటుంబ సభ్యులతో పాటు సుల్తానాబాద్ యువకులు, తుమ్మ రాజు కుమార్, గాలిపెల్లి కుమార్, తుమ్మ నిశాంత్ తదితరులు అభినందించారు. "రక్తదానం చేయండి... ప్రాణదాతలు కండి" అంటూ వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మంథని సీఐగా బాధ్యతలు స్వీకరించిన బుద్దే స్వామి



పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 17:

మంథని సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బుద్దే స్వామి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆసిఫాబాద్ సీసీఎస్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఆయనను ఈ నెల 12న మంథని సీఐగా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకుముందు మంథని సీఐగా పనిచేసిన రాజును ఐజీపీ కార్యాలయానికి బదిలీ చేస్తూ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. మంథని సీఐగా బాధ్యతలు స్వీకరించడానికి ముందు బుద్దే స్వామి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం మంథనిలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు.

# బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదు.. ఆరుట్ల నుంచే తెలంగాణ పునఃనిర్మాణం

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

గత బీఆర్ఎస్ హయాంలో జరిగిన దోపిడి పాలనను, చేసిన విధ్వంసాన్ని రాష్ట్ర ప్రజలు ఏనాటికి మర్చిపోలేరని, ఇప్పుడు ఆ పార్టీ నేతలు ఎన్ని ఏడ్పులు ఏడ్చినా వారికి భవిష్యత్తు లేదని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరుట్లలో నిర్మించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టీపీఎస్) ప్రారంభోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ పాఠశాల ప్రారంభోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆరుట్ల స్కూల్ గదుల నుంచే తెలంగాణ పునఃనిర్మాణం ప్రారంభమవుతుందని, ఈ పాఠశాల దేశ విద్యారంగానికే ఒక దిక్సూచిగా నిలుస్తుందని ఎమ్మెల్యే రంగారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన విచ్చలవిడి అప్పుల వల్ల రాష్ట్రం అనేక సమస్యల్లో కూరుకుపోయిందని ఆయన వివరించారు. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన వారు కేవలం మాటలతో బెదిరించాలని చూస్తే ఇక్కడెవరూ భయపడే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు.

### సీఎం రేవంత్ నేతృత్వంలో పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తమ ప్రభుత్వం ఒకవైపు సంక్షేమాన్ని, మరోవైపు అభివృద్ధిని సమాంతరంగా కొనసాగిస్తూ తెలంగాణ వికాసం దిశగా అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రంలో అభివృద్ధి ప్రస్థానం ఆగబోదని, తనను నమ్మి గెలిపించిన నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసమే నిరంతరం పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. ఇంతటి అద్భుతమైన, కలల ప్రాజెక్టును ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోనే తొలిసారిగా పూర్తి చేయించి, ప్రారంభోత్సవం జరిపించినందుకు గానూ ఈ ప్రాంత ప్రజలంతా సీఎం రేవంత్ రెడ్డికి ఎల్లప్పుడూ కృతజ్ఞతలతో ఉంటారని పేర్కొన్నారు.

మార్మోగిన సభా ప్రాంగణం.. సంబరాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ ప్రతిష్టాత్మక పాఠశాల ప్రారంభోత్సవ వేడుకలకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభా స్థలికి చేరుకోగానే విద్యార్థులంతా థ్యాంక్యూ సీఎం రేవంత్ సర్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలతో ఘన స్వాగతం పలకడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తమ పాఠశాలకు వచ్చిన ముఖ్యమంత్రితో విద్యార్థులు, అక్కడి విద్యా సిబ్బంది కరచాలనం చేస్తూ, గ్రూప్ ఫోటోలు దిగుతూ ఎంతో సంబరపడిపోయారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వేదికపైకి వచ్చే సమయంలోనూ, వారి ప్రసంగాల వెంబడి ప్రజల నుంచి వచ్చిన కేరింతలు, చప్పట్లతో సభా ప్రాంగణమంతా మార్మోగింది. ఈ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్తుకు ఒక బంగారు బాటగా నిలుస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.




# కూలీ రేట్లు పెంచకుంటే జూన్ 21 నుంచి సమ్మె

## హమాలీ వర్కర్స్ యూనియన్ హెచ్చరిక

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 17:



గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలీల కూలీ రేట్ల పెంపు విషయంలో హోల్‌సేల్ వ్యాపారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కరీంనగర్ జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకుడు ఎం.ఏ. గౌస్ ఆరోపించారు. జిల్లా లేబర్ కమిషనర్ (డీసీఎల్) సూచనలను కూడా హోల్‌సేల్ వ్యాపారులు పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. బుధవారం గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో నిర్వహించిన హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ఏడు సంవత్సరాలుగా కూలీ రేట్ల పెంపు కోసం పలు ఆందోళనలు చేపట్టినా హోల్‌సేల్ వ్యాపారులు స్పందించడం లేదన్నారు. ఈ విషయాన్ని జిల్లా లేబర్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా, వ్యాపారులు, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు పరస్పరం చర్చించి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారని తెలిపారు. అయితే డీసీఎల్ సూచనల మేరకు పది రోజుల క్రితం వ్యాపారులను సంప్రదించినప్పటికీ వారు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జూన్ 20లోపు హోల్‌సేల్ వ్యాపారులు కూలీ రేట్ల పెంపుపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని, లేకపోతే జూన్ 21 నుంచి నిరవధిక సమ్మె చేపడతామని ఎం.ఏ. గౌస్ హెచ్చరించారు. సమావేశంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, రాంచందర్, జానీ మియా, గాలిపెల్లి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయ కుటుంబాలకు తెలంగాణ మీడియా అకాడమీ భరోసా: లబ్ధిదారులకు ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ

రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమ నిధి పథకం కింద మొత్తం 21 మంది లబ్ధిదారులకు ఆయన ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. ఈ లబ్ధిదారులలో వివిధ కారణాలతో మరణించిన 17 మంది జర్నలిస్టుల కుటుంబ సభ్యులతో పాటు, ప్రస్తుతం తీవ్ర అనారోగ్యానికి గురైన నలుగురు జర్నలిస్టులు ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా చైర్మన్ పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమ నిధి పథకం ద్వారా అందుతున్న సహాయాన్ని వివరిస్తూ, దురదృష్టవశాత్తు మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఒకే మొత్తంగా రూ. 1,00,000ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. దీనితో పాటు బాధితులకు ఐదు సంవత్సరాల పాటు ప్రతి నెల రూ. 3,000 పెన్షన్, అలాగే ఆయా కుటుంబాల్లోని గరిష్టంగా ఇద్దరు పిల్లల చదువుల కోసం నెలకు రూ. 1,000 చొప్పున ట్యూషన్ ఫీజును అందజేస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు మొత్తం 159 మందికి ఈ తరహా ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకుందని కె. శ్రీనివాస్ రెడ్డి వివరించారు. అంతకుముందు, నేడు మన మధ్య లేని జర్నలిస్టుల సేవలను స్మరించుకుంటూ సభలో పాల్గొన్న వారందరూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు మరియు వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, మేనేజర్ శైలేశ్వర్ రెడ్డిలతో పాటు, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ మరియు పలువురు జర్నలిస్టులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# సర్ ఓటర్ల సర్వే విషయంలో అప్రమత్తంగా ఉండాలి : హరీశ్ రావు

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో నిర్వహింసిచిన బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, సర్ అవగాహన సదస్సుకు మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ తొలి నాళ్లలో కేసీఆర్ నిరాహార దీక్షకు వెళ్తుంటే.. ఆయనతో పాటే అలుగునూరు చౌరస్తాలో అరెస్టయి జైలు జీవితం గడిపిన గొప్ప నిబద్ధత గల నాయకుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు. ఈ వయసులో కూడా పార్టీ కార్యక్రమానికి రావడం ఆయన అంకితభావానికి నిదర్శనమన్నారు. హుస్నాబాద్ అంటే కేసీఆర్‌కు ఎంతో నమ్మకం. ఇక్కడి నుంచే ఎన్నికల శంఖారావం పూరించేవారు. కేసీఆర్ సైకిల్ యాత్రకు బ్రహ్మరథం పట్టి, తొలి రోజుల్లోనే ఎంపీపీలు, జడ్పీటీసీలను గెలిపించిన గడ్డ ఇది. నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్ కోసం మనం దీక్షలు చేశాం. కేసీఆర్ ముఖ్యమంత్రి కాగానే హుస్నాబాద్‌ను రెవెన్యూ డివిజన్‌గా మార్చారు. ఎస్పీ, డీఎస్పీ, ఎలక్ట్రిసిటీ డీఈ ఆఫీసులు తెచ్చుకున్నాం. బస్టాండ్‌ను ఫుల్ ఫ్లెడ్జ్ డిపోగా మార్చారు. గౌరవెల్లి ప్రాజెక్టును, గండి మహాసముద్రం చెరువును అద్భుతంగా తీర్చిదిద్దారు.

సర్ ఓటర్ల సర్వే విషయంలో ఆందోళన చెందాల్సిన పనిలేదు.. సర్ ఓటర్ల సర్వే విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు, కానీ అప్రమత్తంగా ఉండాలి. ఇది చనిపోయిన, డబుల్ ఓట్లను తొలగించి జాబితాను సవరించే ప్రక్రియ. అధికారికంగా ఇందులో పార్టీలకు భాగస్వామ్యం ఉంది. కాబట్టి బూత్ లెవెల్ ఆఫీసర్లు (అంగన్వాడీ టీచర్లు) ఇంటింటికి వచ్చేటప్పుడు మన బూత్ లెవెల్ ఏజెంట్లు వారి వెంట వెళ్లాలి. ఎవరైనా అధికారులు సహకరించకపోతే ఏఆర్ఓ, ఆర్డీఓలకు ఫిర్యాదు చేయొచ్చు. ఫ్యామిలీ గ్రూపింగ్ ఫారాలు, ఓటరు నమోదు ఫారాలు నింపడంలో ప్రజలకు మనమే దగ్గరుండి సహాయపడాలని హరీశ్ రావు కోరారు. కేసీఆర్ అభిమానులు, బీఆర్ఎస్ సానుభూతిపరుల ఓట్లు ఎక్కడా గల్లంతు కాకుండా ప్రతి కార్యకర్త బాధ్యతగా చూసుకోవాలి. ఒక్క ఓటు కూడా ఎన్నికల్లో క్రియాశీలకంగా మారుతుంది. రాజశేఖర్ రెడ్డి హయాంలో 610 జీవో అమలు చేయకపోతే, పోతిరెడ్డిపాడు పెంచుతుంటే.. మనమే తెలంగాణ కోసం పదవులను తృణప్రాయంగా వదిలేసి రాజీనామాలు చేశాం. తెలంగాణ కోసం రాజీనామా చేయాలన్నప్పుడు ముందుగా స్పీకర్ కి రాజీనామాలు ఇచ్చింది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు. రేవంత్ రెడ్డి మాత్రం ఒరిజినల్ కాపీ జేబులో పెట్టుకుని జిరాక్స్ కాపీ ఇచ్చి డ్రామాలు ఆడాడు. ఎలాంటి త్యాగం చేయని వ్యక్తి సీఎం అయ్యాడు. తెలంగాణ కోసం త్యాగాలు చేసింది బీఆర్ఎస్ అయితే.. మోసాలు చేస్తోంది రేవంత్ రెడ్డి. గత ఎన్నికల్లో కృతజ్ఞతకు, ఆశకు మధ్య పోటీ జరిగితే.. కాంగ్రెస్ ఇచ్చిన అబద్ధపు హామీలకు మోసపోయారు. కానీ రేవంత్ మోసగాడన్న నిజస్వరూపం ఇప్పుడు బయటపడింది. ఎస్టీ సబ్ ప్లాన్ కింద రూ. 2730 కోట్లు కేటాయించామని గొప్పలు చెప్పి, కేవలం రూ. 52 కోట్లు.. అది కూడా కరెంట్ బిల్లులు, జీతాలకే ఖర్చు చేశారు. ఒక్క ఎస్టీ యువకుడికి కూడా ఉపాధి కల్పించలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో సత్యవతి రాథోడ్ మంత్రిగా ఉండేవారు, ఇప్పుడు రేవంత్ క్యాబినెట్‌లో ఒక్క గిరిజన మంత్రి కూడా లేదు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్సీ నిధులు ల్యాప్స్ కాకుండా 'క్యారీ ఫార్వర్డ్' విధానాన్ని కేసీఆర్ తెచ్చారు.



### ఒక్క దళితుడికి కూడా లోన్ రాలేదు..

కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ కింద 5403 కోట్లు కేటాయించినా ఒక్క దళితుడికి కూడా లోన్ రాలేదు. దళిత బంధు కింద 12 లక్షలు ఇస్తామన్న హామీ గాలికి పోయింది. బీసీ కార్పొరేషన్కు రూ. 1370 కోట్లు కేటాయించి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. 33 కుల కార్పొరేషన్లు పెట్టి, అందులో కాంగ్రెస్ నేతలకు కుర్చీలు ఇచ్చారు తప్ప బీసీలకు ఒరిగిందేమీ లేదు. కేసీఆర్ యాదవులకు గొర్రెలు, మత్స్యకారులకు ఏటా 100 కోట్లతో ఉచిత చేప పిల్లలు ఇస్తే.. కాంగ్రెస్ వాటన్నింటినీ బంద్ పెట్టింది. చేనేతన్నలకు బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫాం ఆర్డర్లు కేసీఆర్ ఇస్తే, రేవంత్ రెడ్డి ఆ ఆర్డర్లను గుజరాత్ కార్పొరేట్లకు కట్టబెట్టి నేతన్నల పొట్టగొట్టాడు. చేనేత సబ్సిడీలు ఆపేశాడన్నారు.

## సింగరేణి టీ కిచెన్ హోటల్‌ను ప్రారంభించిన తొట్ల తిరుపతి యాదవ్





**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 17:**

రామగిరి మండలం కల్వచెర్ల గ్రామంలోని మెయిన్ రోడ్డుపై నూతనంగా ఏర్పాటు చేసిన సింగరేణి టీ ఢ కిచెన్ హోటల్‌ను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకులు సమీ మమ్మద్, ఓదెల ఉదయ్ కిరణ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. యువత స్వయం ఉపాధి రంగంలో ముందుకు వచ్చి ఆర్థికంగా ఎదగడంతో పాటు మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం హోటల్‌లోని ఏర్పాట్లు, అందిస్తున్న సేవలను పరిశీలించిన ఆయన పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించి వినియోగదారుల విశ్వాసాన్ని పొందాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో కొత్త వ్యాపారాల ఏర్పాటు స్థానిక అభివృద్ధికి దోహదపడుతుందని, యువ పారిశ్రామికవేత్తలు మరింత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కమన్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.ఎస్. అన్వర్, రంగు సత్యనారాయణ గౌడ్, మాజీ జడ్పీటీసీ ఎల్లే రామ్మూర్తి, రాజాపూర్ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి--కొమురయ్య, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మంథని నియోజకవర్గంలోని ఐదు మండలాలకు రూ.5.25 కోట్ల అభివృద్ధి నిధులు

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 17:**



మంథని నియోజకవర్గంలోని పెద్దపల్లి జిల్లా పరిధిలోని ఐదు మండలాలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద నూతన గ్రామ పంచాయతీ భవనాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనుల కోసం రూ.5 కోట్ల 25 లక్షల నిధులు మంజూరైనట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు క్యాంపు కార్యాలయం వెల్లడించింది.మంజూరైన నిధుల్లో మంథని మండలానికి రూ.2.55 కోట్లు, ముత్తారం మండలానికి రూ.80 లక్షలు, రామగిరి మండలానికి రూ.90 లక్షలు, కమన్‌పూర్ మండలానికి రూ.60 లక్షలు, పాలకుర్తి మండలానికి రూ.20 లక్షలు కేటాయించారు. అదనంగా ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేశారు.ఈ నిధులతో ఆయా గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గ్రామ పంచాయతీ భవనాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మంథని నియోజకవర్గంలోని ఐదు మండలాలకు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.5.25 కోట్ల నిధులు మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ సర్పంచ్‌లు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏఐటియుసి నాయకులపై వ్యక్తిగత దూషణలు మానుకోవాలి

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 17**

: కవిత పార్టీ పేరుతో కొందరు ఏఐటియుసి నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆర్జీ-1 జి.ఎం. కమిటీ సభ్యురాలు పి. విజయలక్ష్మి హెచ్చరించారు. విధానపరమైన విమర్శలు చేసే స్వేచ్ఛ అందరికీ ఉన్నప్పటికీ, వ్యక్తిగత దూషణలు సమంజసం కాదని పేర్కొన్నారు. కవిత తన రాజకీయాలను చెప్పుకోవడం అభ్యంతరం కాదని, అయితే ఏఐటియుసి, ఎర్రజెండాపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తే తగిన విధంగా స్పందిస్తామని స్పష్టం చేశారు.కవితకు మద్దతుగా ఒక మహిళ ఏఐటియుసి నాయకుడిని వ్యక్తిగతంగా దూషించడం సహించరానిదని, ఇటువంటి చర్యలు పునరావృతమైతే తగిన సమాధానం ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించారు. కవిత తన తండ్రి పాలనలో సింగరేణిలో జరిగిన పరిణామాలు, క్లరికల్ రిక్రూట్‌మెంట్ కుంభకోణం, టీబీజీకేఎస్ యూనియన్ గౌరవాధ్యక్షురాలిగా ఉన్న సమయంలో కార్మిక హక్కుల అంశాలను కార్మికులు మరచిపోలేదని ఆరోపించారు. గతాన్ని విస్మరించి ప్రస్తుతం కార్మిక హక్కుల గురించి మాట్లాడడం సమంజసం కాదని విమర్శించారు.మహిళల పట్ల గౌరవం ఉన్నందున తాము సంయమనం పాటిస్తున్నామని, అయితే వ్యక్తిగత దూషణలు కొనసాగితే తామూ వ్యక్తిగత స్థాయిలో స్పందించాల్సి వస్తుందని పి. విజయలక్ష్మి హెచ్చరించారు.



# రైతులకు విత్తనాల నుంచి ధాన్యం కొనుగోళ్ల వరకు సమగ్ర కార్యాచరణ అమలు చేయాలి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 17:**



రైతులకు విత్తనాల సరఫరా నుంచి పంట ఉత్పత్తుల కొనుగోళ్ల వరకు సమగ్ర ప్రణాళికతో పాటు నిర్దిష్ట కార్యాచరణ అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పంట వేసినప్పటి నుంచే రైతులు, పంటల వివరాల నమోదు, దిగుబడి అంచనాలు, ధాన్యం కొనుగోళ్ల వరకు ప్రతి దశపై వ్యవసాయ శాఖకు పూర్తి అవగాహన ఉండాలని స్పష్టం చేశారు.ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యుడు వేమ్ నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తదితర ఉన్నతాధికారులతో కలిసి వర్షాలు, ఖరీఫ్ సీజన్, వ్యవసాయ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.రైతులు ఇబ్బందులు పడకుండా వచ్చే సీజన్ నుంచే ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా వ్యవసాయ శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కమిటీ విత్తనాల పంపిణీ నుంచి పంటల నమోదు, దిగుబడి అంచనాలు, ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యే వరకు ప్రతి దశను పర్యవేక్షిస్తుందని తెలిపారు.ప్రతి గ్రామంలో ఏ రైతు ఏ పంట వేశాడు, ఎంత విస్తీర్ణంలో సాగు చేశాడనే వివరాలను క్షేత్రస్థాయిలో నమోదు చేయడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని సూచించారు. కనీస మద్దతు ధరలు, కేంద్రం నిర్దేశించిన కోటాలకు అనుగుణంగా పంట కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సన్న వడ్లు పండించే రైతులకు బోనస్ అందిస్తున్న నేపథ్యంలో ఏడు రకాల సన్న వడ్ల విత్తనాలను సబ్సిడీపై రైతు వేదికల ద్వారా అందుబాటులో ఉంచాలని, రైతుల పూర్తి వివరాలు నమోదు చేయాలని పేర్కొన్నారు. రైతు వేదికలను రైతులకు సేవల కేంద్రాలుగా తీర్చిదిద్దుతూ అక్కడే విత్తనాలు, ఎరువులు అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.దమ్మపేటలో అమలు చేస్తున్న ఏఐ పైలట్ ప్రాజెక్టు ఫలితాలను అధ్యయనం చేసి వ్యవసాయ శాఖలో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగాన్ని విస్తరించాలని ఆదేశించారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత కోసం యాప్ ద్వారా బుకింగ్ విధానం తీసుకురావాలని, యూరియా పంపిణీ బాధ్యతను జిల్లా అదనపు కలెక్టర్లకు అప్పగించాలని సూచించారు.ఖరీఫ్‌కు అవసరమైన ఎరువుల కేటాయింపులపై కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని, రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయ్యే ఎరువులు తెలంగాణకు అధికంగా కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే మార్క్‌ఫెడ్, ఆయిల్‌ఫెడ్, ప్రభుత్వ డెయిరీని మరింత బలోపేతం చేసి రైతులకు సకాలంలో ప్రయోజనాలు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.



## గ్రామాల్లో ప్రారంభమైన మొహరం వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 17:**

తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేక స్థానమున్న మొహరం వేడుకలు బుధవారం నుంచి గ్రామాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. హసేన్, హుస్సేన్ల వీరత్వానికి ప్రతీకగా నిర్వహించే ఈ వేడుకలు కులమతాలకు అతీతంగా ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనవాయితీ.మొహరం నెల మొదటి తేదీ నుంచి పదో తేదీ వరకు జరిగే ఈ వేడుకల్లో తొలి రోజు ఆయా ఆశూర్‌ఖానాల్లో డప్పు చప్పుళ్ల నడుమ పీరీలను ప్రతిష్ఠిస్తారు. ఐదో రోజు పీరీల వద్ద గుండం ఏర్పాటు చేసి కట్టెలతో మంట వెలిగించి తెలంగాణ జానపద గీతాలతో భక్తులు సందడి చేస్తారు. సాయంత్రం యువకులు మసీదుల వద్దకు చేరుకుని గుండం చుట్టూ పాటలు పాడుతూ సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహిస్తారు.ఎనిమిదో రోజు చిన్న సర్గతి సందర్భంగా పీరీలను గ్రామంలో ఊరేగించి తిరిగి ఆశూర్‌ఖానాల్లో ప్రతిష్ఠిస్తారు. తొమ్మిదో రోజు బెల్లం పానకం తయారు చేసి కొత్త మట్టికుండల్లో నింపి డప్పు చప్పుళ్లతో మసీదుల వద్దకు తీసుకువెళ్లి పీరీలకు సమర్పిస్తారు.పదో రోజు పెద్ద సర్గతి సందర్భంగా పీరీలను భారీ ఎత్తున గ్రామ వీధుల్లో ఊరేగిస్తారు. భక్తులు పీరీలకు దట్టీలు, కుడుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. అనంతరం పీరీలను చెరువుల వద్దకు తీసుకువెళ్లి శాంతింపజేస్తారు. ఈ వేడుకల్లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని సామరస్యానికి ప్రతీకగా మొహరం పండుగను ఘనంగా నిర్వహించుకుంటారు.

## రోడ్ల నిర్మాణానికి రూ.60 లక్షలు మంజూరు

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 17:**



కమాన్‌పూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.60 లక్షలు మంజూరైనట్లు కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ సయిాద్ అన్వర్ తెలిపారు.రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఈ నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. గొల్లపల్లికి రూ.5 లక్షలు, గుండారానికి రూ.5 లక్షలు, కమాన్‌పూర్ గ్రామానికి నాలుగు పనుల కోసం రూ.20 లక్షలు (రూ.5 లక్షల చొప్పున), నాగారానికి రూ.5 లక్షలు, లింగాలకు రూ.5 లక్షలు, వీరపల్లికి రూ.5 లక్షలు, రొంపికుంటకు రూ.5 లక్షలు, సిద్ధిపల్లికి రూ.5 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు.మంజూరైన నిధులతో ఆయా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నిధుల మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు సయ్యద్ సయిాద్ అన్వర్ కృతజ్ఞతలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఉపాధ్యక్షుడిగా బుద్దారి బుచ్చన్న

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 17:**



లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ 2026--27 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ప్రకటించింది. ఇందులో భాగంగా ప్రముఖ సామాజిక సేవకుడు బుద్దారి బుచ్చన్నను క్లబ్ ఉపాధ్యక్షుడిగా నియమించారు.ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ బుద్దారి బుచ్చన్న సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండి సేవలందిస్తున్నారని తెలిపారు. విద్య, వైద్యం, సేవా కార్యక్రమాలు, యువత అభివృద్ధి తదితర రంగాల్లో ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.నూతన బాధ్యతలు స్వీకరించిన బుద్దారి బుచ్చన్న మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఉపాధ్యక్ష పదవిని అప్పగించిన క్లబ్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ ప్రతిష్టను మరింత పెంచేలా సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని చెప్పారు.ఈ నియామకాన్ని పురస్కరించుకుని పలువురు ప్రముఖులు, మిత్రులు, శ్రేయోభిలాషులు బుద్దారి బుచ్చన్నకు అభినందనలు తెలిపారు.

## ప్రతి ఉపాధి కూలీ ఈ-కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి: సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 17:**

ప్రతి ఉపాధి హామీ కూలీ తప్పనిసరిగా ఈ-కేవైసీ (వ-ఖ్జ) పూర్తి చేయించుకోవాలని రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు కోరారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం నిర్వహించిన ఉపాధి కూలీల ఈ-కేవైసీ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు.రత్నాపూర్ గ్రామంలో 601 జాబ్ కార్డులు ఉండగా, 992 మంది కూలీలు నమోదయ్యారని తెలిపారు. ప్రస్తుతం 445 జాబ్ కార్డుల్లో కూలీలు యాక్టివ్‌గా ఉన్నారని, ఇటీవల 38 మందికి కొత్తగా జాబ్ కార్డులు మంజూరయ్యాయని చెప్పారు.గ్రామంలో 97 మంది ఇందిరమ్మ గృహాల నిర్మాణం చేపడుతున్నారని పేర్కొన్న ఆమె, గృహ నిర్మాణ లబ్ధిదారులందరూ 90 రోజుల పాటు ఉపాధి హామీ పథకంలో ఎన్ఎంఎంఎస్ మస్టర్లు నమోదు చేసుకుంటే రూ.27,600 వారి ఖాతాల్లో జమ అవుతాయని వివరించారు. 2025--26 సంవత్సరంలో 62 మంది కూలీలు 100 రోజుల ఉపాధిని పూర్తి చేసినట్లు తెలిపారు.కొత్తగా జాబ్ కార్డులు అవసరమైన వారు ఆధార్ కార్డు, ఎస్‌బీఐ/యూనియన్ బ్యాంక్ లేదా పోస్టల్ బ్యాంక్ ఖాతా వివరాలు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, దరఖాస్తు ఫారంతో గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల వద్దకు వెళ్లి ఎన్ఎంఎంఎస్ మస్టర్ల నమోదును సర్పంచ్ పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధి ఇన్‌చార్జి ఏపీఓ వరివోల్ల మౌనిక, టెక్నికల్ అసిస్టెంట్లు మల్కా అఖిల, కార్యదర్శి గంగుల సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్ సందవేన జ్యోతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలకు హాజరై ఇళ్లను ప్రారంభించి,చీర కానుకగా ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు జగిత్యాల ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్

**జగిత్యాల ప్రతినిధి, అర్జున్ సమాచారం జూన్ 17:**

జగిత్యాల మండల అంతర్గాం గ్రామానికి చెందిన సింధూజ రమేష్, వడ్డెర కాలనీ గ్రామానికి చెందిన మల్లేశ్వరి లింగన్న,రాయల్ మండల భూపతి పూర్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి లావణ్య జగన్,అమరకొండ దివ్య కె,శే.నరేష్,రామజీపేట గ్రామానికి చెందిన పోతు జమున శ్రవణ్ ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి,సారంగాపూర్ మండల లచ్చుక్క-పేట్ గ్రామంలో లక్ష్యాల శంకర్ భాగ్య లక్ష్మీ గార ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి సారంగాపూర్ మండల రెచపల్లి గ్రామానికి చెందిన ఇంద్రాల లత నర్సయ్య గార్ల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమానికి,వెల్దుర్తి గ్రామానికి చెందిన బండెల లావణ్య రమేష్ ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA





# డూప్ లేకుండానే సమంత యాక్షన్ సన్నివేశాలు..


స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. కుటుంబ భావోద్వేగాలు, యాక్షన్ అంశాల కలయికగా తెరకెక్కిన ఈ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా సమంత ఈ చిత్రంలో గతంలో ఎప్పుడూ కనిపించని శక్తివంతమైన పాత్రలో నటించినట్లు చిత్రబృందం చెబుతోంది. ఒక యాక్షన్ నేపథ్యం ఉన్న మహిళ సంప్రదాయ కుటుంబంలో కోడలిగా అడుగుపెట్టిన తర్వాత ఆమె జీవితంలో చోటుచేసుకునే పరిణామాల చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని సమాచారం. కుటుంబ కథాంశంతో పాటు యాక్షన్ సన్నివేశాలు కూడా సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయని తెలుస్తోంది. ఇటీవల సినిమా ప్రమోషన్లలో భాగంగా మాట్లాడిన నటి రచన, సమంత అంకితభావంపై ఆసక్తికర విషయాలు వెల్లడించింది. ఆమె మాట్లాడుతూ, "ఈ సినిమాలో సమంత దాదాపు అన్ని యాక్షన్ సన్నివేశాలను డూప్ లేకుండానే చేసింది. ఫైట్ మాస్టర్లు సూచించిన ప్రతి అంశాన్ని శ్రద్ధగా విని, ఎలాంటి సందేహం లేకుండా సన్నివేశాల్లో పాల్గొనేది. కొన్ని షాట్లు చూస్తేనే చాలా రిస్క్‌గా అనిపించేవి. అయినప్పటికీ సమంత ఎంతో ధైర్యంగా వాటిని పూర్తి చేసింది" అని తెలిపింది. సినిమాలో కొన్ని యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తాయని రచన పేర్కొంది. "తెరపై ఆ సన్నివేశాలు చూసినప్పుడు సమంత ఎంత కష్టపడిందో అందరికీ అర్థమవుతుంది. ఆమె చూపించిన కమిట్‌మెంట్ నిజంగా అభినందనీయం" అని చెప్పుకొచ్చింది.

# సెట్స్‌లో అరిస్తే సమస్యలు పెరుగుతాయి ..



టాలీవుడ్‌లో అత్యంత ప్రతిభావంతులైన దర్శకుల్లో ఒకరైన నాగ్ అశ్విన్ ప్రస్తుతం లెజెండరీ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు తెరకెక్కించిన వినూత్న చిత్రం 'సింగ్ గీతం' ప్రమోషన్లలో బిజీగా ఉన్నారు. 94 ఏళ్ల వయసులో సింగీతం రూపొందించిన ఈ చిత్రానికి నాగ్ అశ్విన్ సమర్పకుడిగా, నిర్మాతగా వ్యవహరించడం విశేషం. థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శితమవుతున్న ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్న నాగ్ అశ్విన్ తాజాగా తన వర్కింగ్ స్టైల్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఇంటర్వ్యూలో భాగంగా జర్నలిస్టులు ఆయనను 'కల్కి 2898 ఏడీ' వంటి భారీ బడ్జెట్ చిత్రాల షూటింగ్ సమయంలో ఒత్తిడి కారణంగా కోపం వస్తుందా? అనే ప్రశ్న అడిగారు. దీనికి స్పందించిన నాగ్ అశ్విన్, షూటింగ్ సమయంలో ఒత్తిడి, టెన్షన్ సహజమేనని తెలిపారు. అయితే ఆ కోపాన్ని యూనిట్ సభ్యులపై చూపించడం తనకు ఇష్టం ఉండదని స్పష్టం చేశారు.

# ఇంటి నుంచే సినిమా తీశా!



దేశం గర్వించదగ్గ దర్శకుల్లో సింగీతం శ్రీనివాసరావు ఒకరు. పుష్పకవిమానం, విచిత్రసోదరులు, మైఖేల్ మదనకామరాజు, ఆదిత్య 369, భైరవద్వీపం, వెల్కం ఒబామా.. ఇప్పుడు 'సింగ్ గీతం'. అన్నీ ప్రయోగాత్మక చిత్రాలే. ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పై బహుశా ఆయన చేసినన్ని ప్రయోగాలు ఏ దర్శకుడూ చేయలేదేమో. మాటల్లేకుండా 'పుష్పక విమానం' వంటి క్లాసిక్‌ని తీసిన సింగీతం.. తాజాగా 'మాటలే పాటలుగా మారితే?' అనే కాన్సెప్ట్‌తో 'సింగ్ గీతం' సినిమా తెరకెక్కించారు. వైజయంతీ మూవీస్, స్వప్న సినిమాస్ పతాకాలపై నాగ్ అశ్విన్ నిర్మించిన ఈ చిత్రం తాజాగా విడుదలై థియేటర్లలో ప్రదర్శితమవుతున్నది. ఈ సందర్భంగా సింగీతం ప్రత్యేకంగా మాట్లాడారు. ఇది నా 40ఏళ్ల కల. ప్రతి మాటనూ పాడుతూ చెప్పే సినిమా చేయాలని కలలు కన్నాను. దశాబ్దాలుగా ఈ కథ నాతోనే ప్రయాణించింది. చివరకు నాగ్‌అశ్విన్ దృష్టికి వెళ్లింది. నా ఆలోచనను ఆయనెంతో ఇష్టపడి, అభిరుచితో ముందుకు తీసుకెళ్లారు. ఆయన సహకారం లేకపోతే ఈ సినిమా రూపుదాల్చేది కాదు. ఈ సినిమా క్రెడిట్ మొత్తం నాగ్‌అశ్విన్‌కే చెందుతుంది.

# 'బాడీ కౌంట్' కామెంట్స్‌తో మళ్లీ వార్తల్లో విష్ణుప్రియ..

## సోషల్ మీడియాలో ఇదే హాట్ టాపిక్!

బుల్లితెరపై యాంకర్‌గా, నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న విష్ణుప్రియ భీమినేని మరోసారి సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. షార్ట్ ఫిలిమ్స్‌తో కెరీర్‌ను ప్రారంభించిన ఆమె, పలు టెలివిజన్ షోల ద్వారా ప్రేక్షకులకు దగ్గరైంది. అనంతరం కొన్ని సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్న విష్ణుప్రియ, 'బిగ్‌బాస్ తెలుగు 8'లో పాల్గొనడం ద్వారా మరింత పాపులారిటీ సంపాదించింది. అయితే కెరీర్ కంటే ఎక్కువగా సోషల్ మీడియాలో చేసే పోస్టులు, వ్యక్తిగత వ్యాఖ్యల కారణంగా ఆమె తరచూ వివాదాల్లో నిలుస్తోంది. గత కొంతకాలంగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె నిర్వహిస్తున్న పెయిడ్ సబ్‌స్క్రిప్షన్ కంటెంట్‌పై తీవ్ర చర్చ నడిచింది.





# తొలిప్రేమ జ్ఞాపకాల్లో..

తిరుపతి నేపథ్య కథాంశంతో రూపొందిస్తున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయమవుతున్న ఈ సినిమాకు అజయ్‌భూపతి దర్శకుడు. జూలై 9న ప్రేక్షకుల ముందుకురానుంది. మంగళవారం ఈ చిత్రంలోని 'గుండె పేలిపోతుందే..' అనే పాటను విడుదల చేశారు. తొలిప్రేమలోని మధురభావాలకు అద్దంపడుతూ, ప్రేమికుల అంతరంగాన్ని అందంగా ఆవిష్కరిస్తూ ఈ పాట సాగింది.జీవీప్రకాష్‌కుమార్ స్వరపరచిన ఈ పాటను చంద్రబోస్ రచించగా, అనురాగ్ కులకర్ణి ఆలపించారు. దేవాలయం నేపథ్యంలో చిత్రీకరించిన విజువల్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ చిత్రానికి సంగీతం: జీవీ ప్రకాష్ కుమార్, ప్రొడక్షన్ డిజైనర్: సాహి సురేష్, నిర్మాణ సంస్థ: చందమామ కథలు, సమర్పణ: సీ.అశ్వినీదత్, రచన-దర్శకత్వం: అజయ్ భూపతి.



# బూత్ స్థాయి ప్రతినిధులకు శిక్షణా సమావేశం



**అర్జున్ సమాచారం జూన్ 17 మంచిర్యాల:ప్రతిని.**

జైపూర్ మండల కేంద్రంలోని సాగర్‌రావు హోటల్‌లో కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి ప్రతినిధుల శిక్షణా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ బలోపేతం, ఓటరు జాబితా పరిశీలన, ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పనిచేసే విధానాలపై మార్గదర్శనం చేశారు.మండలంలోని అన్ని గ్రామాల బూత్ స్థాయి ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు చేరువ కావాలని ఆయన సూచించారు. రానున్న కార్యక్రమాల విజయానికి ప్రతినిధుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# మచ్చుపేట ప్రభుత్వ పాఠశాలలో బడిబాట.. 12 మంది నూతన అడ్మిషన్లు



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 17:**

ముత్తారం మండల పరిధిలోని మచ్చుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)లో బుధవారం బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించడం, వంద శాతం నమోదు సాధించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన 12 మంది విద్యార్థులు నూతనంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం పొందారు. వారిలో నిహాల్ గౌడ్ (5వ తరగతి), శ్రీ రిత్విక (2వ తరగతి), అలేఖ్య శ్రీ (ఎల్‌కేజీ), రోహిత్ (3వ తరగతి), నిత్యశ్రీ (3వ తరగతి), శ్రుతిక (2వ తరగతి)తో పాటు మరికొందరు విద్యార్థులు చేరారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ఎన్. హరిప్రసాద్ మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన తల్లిదండ్రులను, ముఖ్యంగా 3వ వార్డు సభ్యుడు సాగర్‌ను అభినందించారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు డి. శారద, ఉపాధ్యాయురాలు కె. సృజన, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అత్యధిక హాజరు శాతం సాధించిన విద్యార్థిని జనగామ సస్యకు అభినందనలు

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 17:**



ముత్తారం మండల పరిధిలోని మచ్చుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)లో రెండో తరగతి చదువుతున్న జనగామ సస్య 2025--26 విద్యా సంవత్సరంలో అత్యధిక హాజరు శాతం నమోదు చేసి ప్రత్యేక గుర్తింపు పొందింది.అక్షయ, గిరిబాబుల కుమార్తె అయిన సస్య ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ చదువుపై తన ఆసక్తి, క్రమశిక్షణను చాటుకుని తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది.ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎన్. హరిప్రసాద్, స్థానిక సర్పంచ్ చౌటపల్లి జ్యోతి లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయురాలు డి. శారద, ఉపాధ్యాయురాలు కె. సృజన సంయుక్తంగా సస్యను అభినందించి ప్రశంసాపత్రం అందజేశారు.మండల విద్యాధికారి ఎన్. హరిప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో ప్రతిరోజూ పాఠశాలకు హాజరైనప్పుడే విద్యలో మెరుగైన ఫలితాలు సాధించి మంచి భవిష్యత్తును నిర్మించుకోగలరని అన్నారు. సస్య చూపిన అంకితభావాన్ని ఇతర విద్యార్థులు కూడా ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొని చిన్నారి సస్యను అభినందించి ప్రోత్సహించారు.

# గడ్డం సంపత్ చికిత్సకు రూ.2.5 లక్షల ఎల్వోసీ మంజూరు

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 17:**



రామగిరి మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన గడ్డం సంపత్ వైద్య చికిత్స కోసం రూ. 2.5 లక్షల ఎల్వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరైంది. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సంపత్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.చికిత్సకు అవసరమైన ఖర్చుల భారం కుటుంబంపై పడటంతో రాజాపూర్ గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి-కొమురయ్య ఈ విషయాన్ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి సంపత్ వైద్య చికిత్స కోసం రూ. 2.5 లక్షల ఎల్వోసీ మంజూరు చేయించారు.మంత్రి వ్యక్తిగత సహాయకుడు సంబంధిత ఎల్వోసీ పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గడ్డం సంపత్ కుటుంబ సభ్యులు, సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి-కొమురయ్య మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# బడిబాట కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని అవగాహన

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 17:**



ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పనులకు వచ్చిన కూలీల వద్దకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మెంగని సమత తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య, అల్పాహారం, మధ్యాహ్న భోజనం, ఇతర మౌలిక వసతులను ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు సమత, అంగన్‌వాడీ టీచర్ సరోజన, ఉప సర్పంచ్ కూస తిరుపతి, వార్డు సభ్యులు ఏజ్జ లత తిరుపతి, చేనవేన సాయి కుమార్, యార సునీత రాజిరెడ్డి, అడ్డూరి మోహన్, బండారి రవీందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి ఐదవ వార్షికోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 17:**

ముత్తారం మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి ఐదవ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, ముత్తారం మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం--ప్రేమలత దంపతులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మండల ప్రజలకు శుభం కలగాలని ప్రార్థించారు. కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 17:**

ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన చిందం భాగ్యలక్ష్మి--సదానందం దంపతుల కుమారుడు రవి చందు, మంజుల వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, ముత్తారం మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం--ప్రేమలత దంపతులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 17:**

రామగిరి మండలం సుందిళ్ల గ్రామానికి చెందిన గడ్డం సంతోష్, గడ్డం వెంకటేష్‌తో పాటు పలువురు యువకులు బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.సుందిళ్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో వారు పార్టీలో చేరగా, మాజీ ఎమ్మెల్యే వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ పోస్టుమాస్టర్‌కు సన్మానం

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 17:**



రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ పోస్టుమాస్టర్ కొత్తకొండ భాస్కర్‌రావును బుధవారం గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ--పీవీరావు సన్మానించారు.ఉద్యోగ విరమణ అనంతరం హైదరాబాద్‌లో స్థిరపడిన భాస్కర్‌రావు చాలా సంవత్సరాల తర్వాత స్వగ్రామానికి రావడంతో గ్రామ ప్రజలు ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సర్పంచ్ శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్వచెర్ల గ్రామానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్ బోళ్లవరం శ్రీధర్‌రావు పాల్గొన్నారు.

# ఎంగేజ్‌మెంట్ వేడుకల్లో పాల్గొన్న మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 17:**

పెద్దపల్లి జిల్లాలోని సిరి ఫంక్షన్ హాల్‌లో ఆదివారంపేట గ్రామ సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ ఎంగేజ్‌మెంట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.

# మృతురాలి పార్థివ దేహానికి నివాళులర్పించిన తొట్ల తిరుపతి యాదవ్

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 17:**

మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లద్నాపూర్ ఫ్లాట్‌కు చెందిన దేగ రాజమ్మ మృతి చెందగా, బుధవారం మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించారు.అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబ



సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ క్లిష్ట సమయంలో అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచంద్రరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గొర్రె నరేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ తొట్ల మధునయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.